SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303861

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

అత్యున్నతమైన వజ్రాలకు, అనూనాతనమైన బంగారునగలకు
మా షాపుకు ఒకసారిదయచేయండి
ఎల్.కె.ఎస్. జ్యూయలర్స్
ఫోన్: 32775
203, ఎస్.ఎస్.పి. రోడ్, మద్రాసు-1.

ఉదయం *** విజయవాడ గురువారం 20-7-1972 Regd H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 108 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

రాష్ట్రంలో రైతులకు పంటలపై బుణాల మంజూరుకు పథకం

పంజాబ్‌లో వున్న పద్ధతిలో అమలు: అసెంబ్లీలో మంత్రి సుబ్బారావు ప్రకటన

"నీకు కాలేజీలో సీటు దొరకలేదనేనా అంత విచారం?"
"కాకపోతే! కాలేజీలో చేరితేనే కదా మన చేతిలో డబ్బు ఆడేదీ, సినిమాలూ, సిగరెట్లూ!"

బుణంలో సగం మొత్తం వస్తురూపంలో ఇవ్వాలని సంకల్పం

హైదరాబాద్, జూలై 19:

పంజాబ్‌లో అమలులోవున్న పద్ధతిలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా పంటల బుణాల పథకాన్ని రాష్ట్రప్రభుత్వం ఇప్పుడు రూపొందిస్తున్నది. ఈ పథకంక్రింద బుణాలు పొందేవారికి ఇచ్చే బుణంలో 50 శాతం వస్తురూపంలో అందజేస్తారు.

రాష్ట్ర సహకారశాఖా మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు నేడు శాసనసభలో సహకారశాఖ పద్దులు ప్రతిపాదిస్తూ పై విషయం తెలియచేశారు. ఈ పద్దులను సభవారు ఆమోదించారు. ప్రస్తుతం బుణాలు పొందుతున్నవారిలో చాలామంది వస్తురూపంలో అందజేసే పోయం వినియోగించుకోనడంలేదని మంత్రి చెప్పారు.

బుణాల వసూళ్లలో అక్రమాలు, జాప్యాన్ని గురించిన ఫిర్యాదులను గురించి శ్రీ సుబ్బారావు ప్రస్తావిస్తూ, బుణాలు సుంజూరు అయిన వ్యక్తికి ఆ మంజూరు అయిన బుణాల మొత్తాలను గురించి పోస్టు ద్వారా తెలియజేయాలని, ప్రాథమిక సొసైటీలు, గ్రామచావడిలు కూడా తమ నోటీసుబోర్డులలో బుణం మంజూరుఅయిన వారి పేరు, ఎంతమొత్తం మంజూరుఅయినది ప్రకటించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

సహకార రంగంలో నిధుల దుర్వినియోగం వంటి నేరాలకు పాల్పడేవారిపై తీవ్ర చర్యలు తీసుకొనడం ద్వారా సహకార రంగం ప్రతిష్ఠను పునరుద్ధరించ జేయవలసిన ఆవశ్యకతను గురించి మంత్రి ప్రస్తావించారు.

సహకార శాఖలో అవమర్యాద, అవినీతి సమస్య కలదని. మొత్తం సహకార శాఖ భవిష్యత్తుకే ప్రమాదం ఏర్పడడం అన్నది సమస్య అని ఆయన అన్నారు.

బలహీనవర్గాలకు తోడ్పడేవిధంగా సహకార సంస్థలను మలచవలసి వున్నదని, ఇందుకుగాను ఆ సంస్థల స్వరూపంలోను, వాటిని అమలుచేసే పద్ధతులలోను మార్పు తీసుకురావలసి వున్నదని ఆయన అన్నారు.

సహకార సంస్థలనుంచి రాజకీయమైన వ్యక్తులను తగ్గించాలని, విదేశాలలో ఈ ఉద్యమంలో ముందంజవేసిన దేశాలకు మనుషులను పంపించి దానివల్ల లాభపడాలని కోరారు.

శ్రీ ఎస్. వెంకటరత్నం (పీపుల్స్ డెమొక్రాట్స్), సహకార సంఘాలకు ప్రభుత్వం ఇస్తున్న ద్రవ్యం సక్రమంగా వినియోగం కావడంలేదని విమర్శించారు.

శ్రీ మంగళగిరి నానాదాస్ (కాం), బలహీనవర్గాలకు వేరే సహకార బ్యాంకులు పెట్టాలని కోరారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి (సోషలిస్టు) డెమొక్రాటిక్ సంఘటన నాయకుడు), బాపులు త్రవ్వుకునేందుకు రైతులకు పరపతి సరిగా దొరకడంలేదన్నారు.

సహకార సంస్థల ద్వారా ఎరువుల పంపకానికి ప్రభుత్వం ఒక కంటితో కనిపెట్టాలన్నారు. ఇప్పుడు బలహీనవర్గాలకు పుంటుస్థలుపంటి సంఘాలు నామమాత్ర సంస్థలుగా పుంటున్నాయన్నారు. కార్మికులు సహకార సంఘాలను ప్రోత్సహించాలని కోరారు.

శ్రీ నుల్లాన్ నూరుద్దీన్ ఒవాసి (మజ్లిస్) రాజధాని లోని పాలమ్మబ్బలో కొత్తగా ఇళ్లు కట్టడానికి సహకార సంస్థలు స్థాపించాలని కోరారు.

శ్రీ ఎడ్ల. ఎస్. విష్ణు ప్రసాదరావు (కాం), రెండు సంవత్సరాలు పంచి సహకార సంఘాలలో ఎవరూ పుండకూడదనే నిబంధనను సరిగా అమలు చేయాలన్నారు.

శ్రీ కె. రంగదాస్ (అభ్యుదయ సంఘటన), భూమి తనఖా బ్యాంకుల ఎన్నికలకార్యక్రమాలలో డబ్బుపుచ్చుకొని గుప్పిటిలోంచి వ్యవహారం తప్పించాలన్నారు.

శ్రీ పి. వి. జె. రావు (ఇం), సహకార రంగంలో పుచ్చులువంటి అక్రమాలు అవినీతి దుర్వినియోగ పద్ధతులు నిర్మూలించాలని కోరారు.

శ్రీమతి జె. రాజ్యలక్ష్మి (రిపబ్లికన్), రైతుల బ్యాంకులూ భూమి తనఖా బ్యాంకులు పని చేయాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ నీకటి సరసుగానాయుడు, ఈ శాఖ ప్రజల ద్రవ్యాన్ని దుబారాచేసే శాఖగా తయారైందని, దీన్నిపూర్తిగా పునర్నిర్మాణం చేయాలని కోరారు.

శ్రీ వంగా సత్యనారాయణ (కమ్యూ), సహకార రంగంవల్ల భాగ్యవంతులు మరింత భాగ్యవంతులు అయ్యారుగాని, లేనివాళ్లు లాభపడలేదన్నారు. ప్రస్తుత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఉపయోగ పడేట్లు సహకార సంస్థలను మార్చాలన్నారు. దుర్వినియోగం చేసేవారిపై గట్టి చర్య తీసుకోవాలన్నారు.

సామ్ము దుర్వినియోగం. దుష్పరిపాలన చేసిన వారిపై చర్యలు

శాసనసభలో సహకార మంత్రి హామీ: బడ్జెట్ పద్దుకు సభవారి ఆమోదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19: సహకార సంఘాల ద్రవ్యాన్ని దుర్వినియోగంచేసి, దుష్పరిపాలన సాగించిన వారిపై, వారు అధికారులైనా, అనధికారులైనా ప్రభుత్వం తప్పక కఠిన చర్య తీసుకోగలదని రాష్ట్ర సహకార శాఖామంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు రాష్ట్ర శాసనసభలో సహకార శాఖపై జరిగిన చర్చకు బదులుగా చెప్పారు.

కోత తీర్మానాలు వీగిపోయాక పద్దు వ్యయం రు. 267 లక్షలకు సభవారు ఆమోదం తెలిపారు.

సహకార సంఘాలలో దుర్వినియోగాలను గురించి ఒక అధికారి ఇచ్చిన దర్యాప్తు నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, అవినీతి పరులను రక్షించాలనే కాంక్ష ఏకోశాన ప్రభుత్వానికి లేదని, అపరాధులను వెంటనే దండించడానికి పూనుకుంటుందని మంత్రి చెప్పారు. కొన్ని సంఘాలు సరిగా పని చేయలేదంటున్నంతమాత్రాన ఉద్యమాన్ని అంతా నిరసించడం భావ్యంకాదని కూడా మంత్రి విన్నవించారు.

గుంటూరు సహకార కేంద్ర బ్యాంకు, గుంటూరు జిల్లా సహకార క్రయ విక్రయ సంఘం వ్యవహారాలు గురించి దర్యాప్తు జరుగుతున్నదని, నేరస్తులు ఎవరైనా తప్పక చర్యతీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

సహకార సంఘాలకు రావలసిన బకాయిలు కోట్లకొద్దీ వుంటున్నాయనే విమర్శకు—ఒకప్పుడు తుఫాను మరొకప్పుడు దుర్విక్షం బాధలవల్ల రైతులు బకాయిలుపడుతున్నారని, అంతే క్రమంగా వసూలు చేస్తారని బకాయిలు వసూళ్లకు ఒక ఉద్యోగిని సరపతి సంఘాలకు ఇచ్చే విషయం ప్రభుత్వ పరిశీలనలో కలదని మంత్రి అన్నారు.

భూముల లావాదేవీలు నిషేధం ఆర్డినెన్సు వల్లన విస్తృతంగా రైతులకు పరపతి పుట్టకుండేస్థితిలోనుంచి విమర్శను మంత్రి ఖండించారు. బ్యాంకుల అధికారులతో ఈ మధ్యప్రాంతం ముఖ్యమంత్రి చేసిన సమావేశాలను మంత్రి ఉదాహరించారు. విస్తృత రైతులకు తప్పక అప్పులు పుట్టగలవన్నారు. భూమి లభ్యతకు సంబంధించి ఏర్పాటుకు కొన్ని ఏండ్లుగా భూమి తనఖా బ్యాంకులు ఏటా రు 19 కోట్లు దాకా అప్పులు ఇస్తున్నాయని చెప్పారు.

మార్కెట్ బజార్లు చక్కగా పని చేసేట్లు ప్రభుత్వం పర్యవేక్షణ చేయగలదని, ఈ కార్యక్రమంలోనే విశాఖపట్నం మార్కెట్ బజార్ పాలక వర్గాన్ని రద్దుచేసి ఒక ప్రత్యేక ఉద్యోగిని ప్రభుత్వం నియమించిందని మంత్రి చెప్పారు.

బలహీనవర్గాలకు సహకార సంఘాలను ఏర్పాటు చేయడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అధికారులు, అనధికారులు కలిసి చిత్తశుద్ధితో హృదయ పూర్వకంగా ఉద్యమం జయప్రదం చేయడానికి తోడ్పడితే ప్రజలకు మేలు జరుగగలదని మంత్రి వివరించారు.

చర్చ వివరాలు

హైదరాబాద్, జూలై 19: సహకార శాఖ పద్దుపై చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు, ఈ శాఖలో జరుగుతున్నట్లుపంటి దుర్వినియోగ పద్ధతులను అవినీతికరమైన పరిపాలనను విమర్శించారు.

స్వతంత్ర తెలంగాణా ప్రజాసమితి సంఘటన నాయకుడు శ్రీ బి. రత్నసభాపతి చర్చను ప్రారంభిస్తూ సహకార రంగంలోని అక్రమాలను విచారించడానికి ఒక విచారణ సంఘాన్ని నియమించాలని కోరారు. 25 జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో 13 సరిగాలేవని, 14916 వ్యవసాయ పరపతి సంఘాలలో 523 మాత్రమే ఆర్థికంగా సౌష్ఠవంగా వున్నవని అన్నారు.

రైతులకు 200 కోట్ల రూపాయల పరపతి అవసరమై వుండగా, 25 కోట్ల రూపాయలవరకే సహకార సంఘాలు ఇవ్వగలుగుతున్నాయన్నారు.

రాష్ట్ర సహకార బ్యాంకు, రిజర్వుబ్యాంకు మంజూరు చేసిన మేరకు (ద్రవ్యాన్ని సరిగా వినియోగించుకోలేక పోయిందని విమర్శించారు.

శ్రీ పై. సత్యనారాయణ (కాం), సహకార సంఘాల ద్వారా కార్మికులకు హెచ్చు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. శ్రీ ఎస్. వెంకటరత్నం నాయుడు (ఇం), జిల్లా సహకార బ్యాంకులు అవాంఛనీయమైనటువంటి వ్యక్తుల చేతులలో పడినందువల్ల అర్హులైన వారికి అప్పులు పుట్టడంలేదన్నారు.

శ్రీ బత్తిన సుబ్బారావు (కాం), సహకార సంఘాల వ్యవహారాలను చాలా జాగ్రత్తగా పర్యవేక్షణ చేయాలని, అవినీతికరమైన పద్ధతులకు అలవాటు పడిన వారిని తీవ్రంగా దండించాలని కోరారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ డెమొక్రాట్స్), సహకార సంఘ పరపతి సంఘాలు రాజకీయ సంఘాలుగా మారిపోయినవన్నారు. సరిగా పని చేయని సంఘాలను రద్దుచేయాలని కోరారు.

శ్రీ జి. వీరాంజనేయ శర్మ (కాం), సహకార రంగంలో ఎక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభాలు పొందుతున్నవారి పేరు, ఎంతమొత్తం మంజూరుఅయినది ప్రకటించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

సహకార రంగంలో నిధుల దుర్వినియోగం వంటి నేరాలకు పాల్పడేవారిపై తీవ్ర చర్యలు తీసుకొనడం ద్వారా సహకార రంగం ప్రతిష్ఠను పునరుద్ధరించ జేయవలసిన ఆవశ్యకతను గురించి మంత్రి ప్రస్తావించారు.

సహకార శాఖలో అవమర్యాద, అవినీతి సమస్య కలదని. మొత్తం సహకార శాఖ భవిష్యత్తుకే ప్రమాదం ఏర్పడడం అన్నది సమస్య అని ఆయన అన్నారు.

బలహీనవర్గాలకు తోడ్పడేవిధంగా సహకార సంస్థలను మలచవలసి వున్నదని, ఇందుకుగాను ఆ సంస్థల స్వరూపంలోను, వాటిని అమలుచేసే పద్ధతులలోను మార్పు తీసుకురావలసి వున్నదని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి మండలికి సలహాదారు నియామకం

శాసనసభలో మంత్రి సమర్థన

హైదరాబాద్, జూలై 19: పెరుగుతున్న విద్యుత్ రంగ కార్యక్రమాలు దృష్ట్యా విద్యుచ్ఛక్తి మండలిలో ఒక సాంకేతిక సలహాదారు నియామకం సబబేనని నేడు శాసనసభలో హోంశాఖా మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు గట్టిగా సమర్థించారు.

ఈ నియామకాన్ని గూర్చి ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కె. రామిరెడ్డి (కాం) ప్రభృతులు ఒక స్వల్ప వ్యవధి ప్రశ్న వేసినప్పుడు అనేక మంది సభ్యులు సాంకేతిక సలహాదారు నియామకాన్ని తీవ్రంగా విమర్శించారు. పరిపాలనా యంత్రాంగం పైన ఇప్పటికే విపరీతమైన ఖర్చు జరుగుతున్నప్పుడు అదీగాక ముగ్గురు చీఫ్ ఇంజనీర్లు విద్యున్మండలిలో ఉన్నప్పుడు ఒక రిటైర్ అయిన సూపరింటెండింగ్ ఇంజనీరును నియమించడం జేసుబజేగాక, చీఫ్ ఇంజనీర్లు అసమర్థులని తేలుతున్నదని సభ్యులు విమర్శించారు.

విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి తరపున శ్రీ కృష్ణమూర్తినాయుడు జవాబిస్తూ కొత్తగూడెం రామగుండం విద్యుత్ కేంద్రాల నిర్మాణం విద్యుదుత్పత్తి, విద్యుదీకరణ కార్యక్రమాల పెరుగుదల వలన ముగ్గురు చీఫ్ ఇంజనీర్లపై పని భారం దుర్భరం అయిందని. అందువలన సాంకేతికమైన విషయాలలో సలహాలు పొందుతూ వుండటానికి సలహాదారొకరిని నియమించడం జరిగిందనిఅన్నారు.

ఈ సలహా దారు చాలా ప్రతిభ కలిగిన వారు. అదీకాక ఆయన పదవీ కాలం చాలా పరిమితమైనదని, ఆరు నెలలు మించి ఆయన పదవిలో ఉండరని మంత్రి ఉపప్రశ్నలకు జవాబు చెప్పారు.

పాఠ్యగ్రంథాల ధరలు తగ్గించాలని ఆలోచన

శాసనసభలో విద్యామంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 19:

ప్రభుత్వం పంపిణీ చేసే పాఠశాలల పాఠ్యపుస్తకాల ధరలు తగ్గించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని నేడు శాసనసభలో విద్యాశాఖ మంత్రి శ్రీ భూట్టం శ్రీరామమూర్తి చెప్పారు.

నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ పుస్తకాల ధరలు చాలా ఎక్కువగా వుండ ఇ గూర్చి సభ్యులు విమర్శించినప్పుడు మంత్రి పై విషయం చెప్పారు. పాఠ్యపుస్తకాల అభ్యం కాకుండా వుండడాన్ని గూర్చి కూడా సభ్యులు మంత్రి దృష్టికి తెస్తూ యింటువలన విద్యార్థులు ఎదుర్కొంటున్న యిబ్బందుల పట్ల ఆందోళన వెలిబుచ్చారు.

శ్రీ డి. కృష్ణారెడ్డి (కాం) మూడు నుంచి ఆరవ తరగతి పాఠ్య పుస్తకాల హెచ్చు ధరలను గూర్చి సావధాన తీర్మానం ప్రతిపాదించినప్పుడు సభలో పై చర్చ జరిగింది.

మంత్రి శ్రీ శ్రీరామమూర్తి జవాబిస్తూ పుస్తకాల ధరలు 10 శాతం తగ్గిస్తే 50 వేల రూపాయలు 20 శాతం తగ్గిస్తే లక్ష రూపాయలకుపైన నష్టం వస్తుందని అంచనా వేయబడిందని, యింత నష్టంవల్లే వ్యవహారం గురించి త్వరగా నిర్ణయం తీసుకోవటం శ్రేయస్కరం కాదనీ అంగీకరించి ప్రభుత్వం యిందుగురించి జాగ్రత్తగా పరిశీలన చేస్తున్నదని వివరించారు.

ఏడు ఎనిమిది తరగతులు విజ్ఞాన శాస్త్ర సాంఘికశాస్త్ర పుస్తకాలు అసలు దొరకటమే లేదని శ్రీ కృష్ణారెడ్డి కాం ఫిర్యాదు చేశారు.

శ్రీ పై. వెంకటాచారి (స్వ.) పాఠ్య పుస్తకాలు బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముడుపోతున్నాయని ఫిర్యాదు చేశారు.

ఇటువంటి సందర్భాలు ఏవైనా తన దృష్టికి తెస్తే అందుకు బాధ్యులైన వారి దుకాణాలపై దాడులు జరిపించి కఠిన చర్యలు తీసుకొనగలమని మంత్రి హామీ యిచ్చారు.

మంత్రిగారు తమ పిల్లలకు పాతగుడ్డలు ధరింపజేసి దుకాణాలకు పంపితే వారికి అసలు ధనం కాగలదనీ ఆ విధంగా ఆయన చర్యలు తీసుకోవచ్చునని సూచించగా ఆ సూచనకు ధన్యవాదాలు తెలుపుతున్నామని మంత్రి అన్నారు.

తెలుగు లిపి సంస్కరణలు

అమలు పద్ధతుల సూచనకు నిపుణుల సంఘ నియామకం

మైసూరు, జూలై 19: తెలుగు లిపి సంస్కరణల సంఘం సూచనలు అమలు జరుపదగు మార్గాలు పద్ధతులు సూచించడానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొమ్మిదిమంది సభ్యులతో నిపుణుల సంఘాన్ని నియమించింది. అందులో మైసూరు విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అధిపతి ఆచార్య యు. సుబ్బరామప్ప ఒకరుగా వున్నారు.

తెలుగు—కన్నడ భాషలకు ఏకలిపిని రూపొందించడానికి గల అవకాశాలను కూడా ఈ నిపుణుల సంఘం పరిశీలించగలదని శ్రీ సుబ్బరామప్ప ఇక్కడ చెప్పారు.

తిరువేంద్రం, జూలై 19: కేరళ ప్రభుత్వం కాలేజీల మేనేజిమెంట్ల ప్రతినిధులను కాలేజీ ఫీజుల పెంపుదల సమస్యపై నిర్వహించిన సంప్రదింపులపై చర్చలకు విద్యా మంత్రి శ్రీ మహమ్మద్ కోయ ఆహ్వానాలు పంపారు.



ఈజిప్ట్ నుంచి సోవియెట్ సైనిక సిబ్బంది ఉపసంహరణ ప్రారంభం

వచ్చే ఆదివారంనాటికి మొత్తం 20 వేలమంది సైనిక నిపుణులలో చాలామంది స్వదేశానికి వెళ్లిపోయే అవకాశం

కయిరో, జూలై 19:

ఈజిప్టులో సైనికంగా సోవియట్ ఉనికిని అంతమొందించాలని అధ్యక్షుడు సాదత్ గతరాత్రి ఆకస్మికంగా శ్రీముఖం ఇచ్చిన దరిమిలా రష్యన్ సైనిక సిబ్బంది నేడు ఈజిప్టును వదలి వెళ్ళిపోనారంభించారు.

కొద్దిమంది రష్యన్లు ఇదివరకే వెళ్ళిపోయారని, రష్యన్ల అధినంలో వుండే సైనిక స్థావరాలను సోవియట్— ఈజిప్షియన్ మైత్రి సహకార ఒప్పందం దెబ్బతిన బోదని ఆ పత్రిక వ్రాసింది.

ఈజిప్టులో వున్న 20 వేలమందిరష్యన్ సైనిక నిపుణుల, సలహాదారుల ఉపసంహరణకు అధ్యక్షుడు సాదత్ ఒక గడువుపెట్టలేదు. అయితే కొంతమంది నిపుణులు సలహాదారులు, పౌర దుస్తులను ధరించి చిన్న చిన్న బృందాలుగా పడీ చప్పుడు లేకుండా ఈజిప్టు నుంచి నిష్క్రమిస్తున్నారు.

వచ్చే ఆదివారం నాటికి వీరిలో చాలామంది ఈజిప్టునుంచి వెళ్ళి పోగలరని భావిస్తున్నారు.

అధ్యక్షుడు సాదత్ నిన్న ఆరబ్ సోషలిస్టు యూనియన్ కేంద్ర సంఘం సమావేశంలో మాట్లాడుతూ రష్యన్లు ఆయుధాలను సరఫరా చేయడానికి ఒప్పుకుని కూడా నిర్దిష్ట సమయం తేలేల నాటికి సరఫరా చేయడంలో విఫలమయ్యారని చెప్పారు. ఈ ఆయుధాల వినియోగాన్ని పై ఎలాంటి ఆంక్షలు విధించదానీ తాను అంగీకరించలేదన్నారు. ఈ ఆయుధాల వినియోగానికి సంబంధించి రాజకీయ నిర్ణయాన్ని దేనినయినా ఎవరి అనుమతి తీసుకోనక్కర్లేకుండా ఈజిప్టులోనే గైకొనవలసి వున్నదని కూడా ఆయన చెప్పారు.

యుద్ధానికి అవసరమయిన కొన్ని రకాల ఆయుధాలు ఈజిప్టుకు లభించగలవని, 1971 లో రష్యాతో మైత్రీ, సహకార ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత తనకు స్పష్టమయినదని, అయితే ఈ ఆయుధాలు అనుకొన్న తేది నాటికి రాలేదని ఆయన అన్నారు.

సూడాను విషయాలకు ఈజిప్టు ఒప్పుకోవడం లేదని రష్యన్లకు నిర్మొగమాటంగా చెప్పానని ఆయన చెప్పారు.

ఈ దశలో ఆయుధాలపై పరిమితి విధించడాన్ని ఈజిప్ట్ వ్యతిరేకించినదని, ఈ పరిమితివల్ల ఈజిప్షియన్ భూభాగం అక్రమణను కొనసాగిస్తున్న ఇజ్రాయిల్ ఆయుధాలను మరింతగా సమకూర్చుకోడానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పామని ఆయన తెలిపారు. యుద్ధమూ లేదు, శాంతీ లేదు అనే పరిస్థితిని కొనసాగించడం పై అంగీకారానికి రావడానికి కూడా ఈజిప్టు ఒప్పుకోలేదని ఇలా ఒప్పుకొన్నట్లయితే ముప్పుమంది ఇజ్రాయిల్‌కు లాభిస్తుందని, అరబ్ భూభాగం విషయం రాయితీకి కూడా ఈజిప్టు అంగీకరించలేదని శ్రీ సాదత్ వివరించారు.

పశ్చిమాసియా సంక్షోభంలో అసూహ్యమైన ఘలుపు

కయిరో, జూలై 19 • ఈజిప్టులో సోవియట్ సహోదరుల కార్యకలాపాలను అంతమొందించాలని అధ్యక్షుడు అన్వర్ సాదత్ ఆదేశించిన నిర్ణయం ఇక్కడ దుర్భర్య నేత్తలకు గొప్ప ఉత్సాహాన్ని కల్గించింది.

పశ్చిమాసియా సంక్షోభంలోను, సోవియట్ ఈజిప్షియన్ భావి సంబంధాలలోను, ఈజిప్షియన్ రాజకీయ రంగంలోను, ఈ నిర్ణయం అనూహ్యమయిన కొత్త మలుపును తీసుకొని రావచ్చునని ఇక్కడ వారు అనుకొంటున్నారు.

అయితే గత కొద్ది మాసాలుగా తనను వేధించుకొని తింటున్న ఒకసమస్యను అధ్యక్షుడు సాదత్ అధిగమించినట్లు కన్పిస్తోంది. దేశంలో సోవియట్ నిపుణుల వునికి నానాటికి అధికమవుతున్నదని, యుద్ధమూలేదు, శాంతీలేదు అనే పరిస్థితి నుంచి ఈజిప్ట్ బయటపడడానికి, ఈ సోవియట్‌నిపుణుల వునికి ఏమాత్రం దోహదించడంలేదని, దేశంలో గత కొద్ది మాసాలుగా విమర్శ వినవస్తోంది. ఇప్పుడు అధ్యక్షుడు సాదత్ గైకొన్న నిర్ణయంవల్ల ఈ విమర్శకు తావులేకుండా పోయినట్లయింది.

ఆక్రమిత అరబ్ భూభాగాన్ని తిరిగి సంపాదించడానికి ఇజ్రేల్‌తో అమీతుమీ తేల్చుకొనే పోరాటం జరపగలమని ప్రజలకు పదేపదే తాను ఇస్తున్న వాగ్దానాన్ని అమలు జరపడంలో ఈ నిర్ణయం అధ్యక్షుడు సాదత్‌కు ఏ విధంగా తోడ్పడగలదో పరిశీలకులు అర్థం చేసుకోలేక పోతున్నారు.

పోరాటంలో జాప్యం చేయడం తన నిర్ణయానికి అర్థం కాదని శ్రీ సాదత్ అరబ్ సోషలిస్టు యూనియన్ కేంద్ర సంఘం సమావేశంలో స్పష్టం చేసి ఉన్నారు.

పశ్చిమాసియా సంక్షోభాన్నిశాంతియుతంగా పరిష్కరించడానికి వీలు కలిగే విధంగా అమెరికా వైఖరిలో మార్పును తీసుకొని రావడానికి అనువయిన పరిస్థితులను శ్రీ సాదత్ సృష్టిస్తున్నారనే వదంతి కూడా ఇక్కడ ప్రబలి ఉన్నది. అమెరికా ఇంత వరకు ఇజ్రేల్‌ను పూర్తిగా బలపరుస్తోంది.

రష్యన్లను కనుక సంపేవేసినట్లయితే పశ్చిమాసియా సంక్షోభం నుంచి ఈజిప్టు బయట పడడానికి అమెరికా సహాయ పడగలదని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ విలియం రోజర్స్ గత ఏడాది కయిరో వచ్చినప్పుడు అధ్యక్షుడు సాదత్‌కు స్పష్టం చేసినట్లు వచ్చిన వార్తలను ఈ సందర్భంలో స్మరణకు తెచ్చుకోవలసి వున్నది.

నిన్నన సార్వభౌమ మండలిలోని తన సహచరులు సంపిన అర్జీని త్రోసిపుచ్చిన అధ్యక్షుడు సాదత్ ఇంత తొందరగా రష్యన్ సలహాదారుల ఉపసంహరణను ఎందువల్ల కోరారు అనే విషయం పరిశీలకులకు విస్మయం కల్గిస్తోంది.

ఈజిప్టులో సోవియట్ వునికిని అంతమొందించాలని విన్నవ సార్వభౌమ మండలి సభ్యులు ఆ అర్జీలో పట్టు బట్టినట్లు తెలిసింది.

ఈజిప్టు యన్ ప్రధాని ఇటీవల మాస్కో వెళ్లినప్పుడు అధ్యక్షుడు సాదత్ కోర్కెలుగా రెండింటిని సోవియెట్ నాయకులకు నివేదించినట్లు తెలియ వచ్చింది.

దాడికి ఉపయోగించే అత్యాధునికమయిన ఆయుధాలను సరఫరా చేయాలన్న ఈజిప్టు కోరికను ఆమోదించడానికి రష్యా సిద్ధంగా ఉన్నదో లేదో తెలియ జేయాలని, ఈజిప్టులో రష్యన్ల ఆధిపత్యంలో ఉన్న సైనిక స్థావరాలను ఈజిప్షియన్‌ల పరం చేయాలని అధ్యక్షుడు సాదత్ కోరారట. సోవియెట్ నాయకులు ఈ రెండు కోర్కెలను తిరస్కరించినట్లు తెలిసింది.

స్వర్గీయ అధ్యక్షుడు నాజర్ అభ్యర్థన పైనే తమ నిపుణులను ఈజిప్టు పంపించామని వారి అవసరం ఈజిప్టుకు కనుక లేక పోయినట్లయితే వారిని వెనుకకు పిలవడానికి తాము సిద్ధమేనని రష్యన్ నాయకులు ఆరబ్ రివ బ్లిక్ ప్రధానికి లేఖపారట.

రికరింగ్ డిపాజిట్‌లో నెలకు రు. 5 కట్టే ఎన్ జీ వోలు దేశద్రోహులు!

ప్రభుత్వ ఉత్తర్వులో పదజాలంపై శ్రీరాములు విమర్శ: పరిశీలనకు ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19: ఎన్. జి. వోలు, క్యుములేటివ్ సైన్స్ డిపాజిట్ లేక రికరింగ్ డిపాజిట్ పథకం క్రింద ప్రతి నెల అయిదు రూపాయలు చెల్లించాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో అభ్యంతరకరమైన పదజాలం ఏదైనా వుంటే తొలగింపుజేయిస్తామని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మొన్న శాసన సభలో చెప్పారు.

శ్రీ వి. శ్రీకృష్ణ (కె) వేసిన ప్రశ్నకు బదులు ఇచ్చారు. ఈ విషయం తెలుపుతూ యీ ఉత్తర్వులు జారీ చేసే ముందు ప్రభుత్వం తన్ప ప్రతిపాదనను గురించి ఎన్. జి. వోలు ప్రతినిధులతో సంప్రతించలేదని ముఖ్యమంత్రి అంగీకరించారు.

నెలకు అయిదు రూపాయలు చెల్లించే వారు జాతిద్రోహులుగా పరిగణించబడుతారని ప్రభుత్వ ఉత్తర్వులో ఉన్నదని యిది వారి అభ్యంతర కరమైన విషయమనీ శ్రీ ఎ. శ్రీరాములు (పి. డి.) అనగా, ఆ ఉత్తర్వులను తాము చూచి అటువంటిదొప్పించే పదాలు వుంటే తొలగింపు జేయిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

రాజధానిలో రైతుల పదర్శన

ఎన్. జి. వోల సంఘం మద్దతు

హైదరాబాద్, జూలై 19: రాష్ట్రంలో తీవ్రమైన భూసంస్కరణలను కోరుతూ ఈనెల 26న హైదరాబాదులో కాంగ్రెస్—మితవాద కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యాన జరిగే సంయుక్త ప్రదర్శనలో పాల్గొనడానికిబయటి నుంచి వచ్చే వారికి [illegible] ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఒ. ల సంఘంవారు సంచిపెట్టనున్నారు.

ఈ సంఘం అధ్యక్షులు శ్రీ బి. బి. రామకృష్ణరావు తమ సంఘ సభ్యులను ఈ ప్రదర్శనలో పాల్గొని "కిసానులతో తమ సమైక్యతను" వ్యక్తం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆయన నేడొక ప్రకటనచేస్తూ ప్రభుత్వోద్యోగులు పౌరులుగా సోషలిజం స్థాపనకు దారితీసే విధంగా ప్యూడల్ శక్తుల ప్రాబల్యాన్ని తొలగించే ఈ సంస్కరణలలో తగిన ప్రయోజనాలను పొందనున్నారని కూడా వివరించారు.

—:o:—

ఈ 29న ఎ.పి.సి.సి. సమావేశం

హైదరాబాద్, జూలై 19: ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక సంఘం యీ నెల 29న గాంధి భవన్‌లో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన సమావేశం జరుపుతుంది. అదే రోజున కార్యవర్గ సమావేశం కూడ జరుగుతుంది.

సిమ్లా శిఖరాగ్ర సభ, ఎ. పి. సి. సి. నియమావళి పురపాలక ఎన్నికలు, పార్టీ పాత్ర, స్వాతంత్ర్య రజతోత్సవాలను గురించి ఎ. పి. సి. సి. చర్చ జరుపుతుంది.

స్వతంత్రపార్టీ కార్యవర్గం

విజయవాడ, జూలై 19: రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం యీ నెలాఖరుకు హైదరాబాద్‌లో జరుగగలదని యీ సమావేశానికి శ్రీ పీలూమోడి హాజరుకాగలరని అనుకుంటున్నారు. స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గౌతులచ్చన్న ప్రస్తుతం శ్రీకాకుళం విశా

జ్యోతిషము

బాలాంజనేయ ప్రశ్న 12 నెలల జాతకము రు. 2/— ప్రశ్నలు3. రు. 2/—.వి. పి. పి. వార్షి అదనము. పూర్తి పేరు, సుమారు వయస్సు, జాతకము ప్రాణి తేది, స్థలము తెలిసిన చాలును. పాన మోక్ జ్యోతిష్యాలయము, 2వ లైను, వల్లూరి వారితోట,పోస్టు.21406,గుంటూరు 2

ది కంచికచర్ల శ్రీ కన్యకా పరమేశ్వరి నెం. 2 జిన్ ఫ్యాక్టరీ లిమిటెడ్, జుజ్జూరు. 1956 కంపెనీల చట్టములోని సెక్షను 640 బి-1 ననుసరించి

నోటీసు

శ్రీ సోము వెంకటసుబ్బారావు తేది 12—7—1972 నుండి సంవత్సరమునకు రు. 400 —లు ప్రతిఫలముతో మరు సంవత్సరముల కాలము మేనేజింగ్ డైరెక్టరుగా తిరిగి నియమించుటను ఆమోదించవలసిందిగా కోరుతూ దరఖాస్తు కొంటానని కేంద్ర ప్రభుత్వమునకు పంపుటకుగాను కంపెనీ నిర్ణయించినదని, కంపెనీ వాటాదారులందరకు యిందు మూలముగా తెలియపర్చబడినది.

(పోర్టు ఉత్తర్వులో)

సోము వెంకటసుబ్బారావు,
మేనేజింగ్ డైరెక్టర్.
జుజ్జూరు, తేది: 1—7—72

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన సామానులను సప్లయి చేయుటకై బహిరంగపు టెండర్లు దాఖలు చేయగోరడమైనది. (1) కార్బన్ (అనగా) మిగిలిపోయిన తెల్లటి పీపాల ముక్కలు(దీనిలో మట్టి, బురద, రంగు, అంబర్ గ్లాసు ముక్కలు లేకుండా వుండవలెను.) (2) ఒక దఫా ఉపయోగింపబడిన గోనెలు మరియు జూటు అట్టపెట్టెలు (అట్టలతో తయారైనవి.) (3) పెద్దపు బుట్టలు.

టెండరు ఫారములు కావలసిన వారు పెట్టె ఒకటికి రు.2—08 వంతున చెల్లించి తేది 24 జూలై 1972 మ: 2 గంటలవరకు జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసరు (గ్లాస్ ఇండస్ట్రీస్) గవర్నమెంటు గ్లాస్ ఫ్యాక్టరీ, గూడూరు, నెల్లూరు, జిల్లా వారినుండి పొందచ్చును.

పై సామగ్రి సప్లయిచేయగోరువారు తమ టెండర్లను డెవలప్‌మెంటు ఆఫీసరు, గవర్నమెంటు గ్లాస్ ఫ్యాక్టరీ, గూడూరు,(నెల్లూరు జిల్లా) వారికి తేది 25 జూలై 1972 సా:3 గంటలక లేదా అంతకుముందుగా చేరునట్లు పంపవలెను.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్—
ఏ. పి. హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సర్వే & లేండ్ రికార్డు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా నూగూరు తాలూకాలోని గ్రామములు సర్వేయు నిమిత్తము సర్వే రాళ్లు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు అసిస్టెంటు డైరెక్టరు ఏజన్సీ,సర్వే యూనిట్, భద్రాచలం వారిచే కోరబడుచున్నవి.

వదరు టెండరు ఈ క్రింది పంతకుమా చేసిన వారి పేరు గల చిరునామాకు పంపవలసినదిగా కోరడమైనది. టెండరు ఈ ఆఫీసులో చేరుటకు ఆఖరు తారీఖు22—8—72 సాయంత్రం 4 గంటలు. టెండర్లు అదే రోజున సాయంత్రం 5 గంటలకు భద్రాచలంలో గల అసిస్టెంటు డైరెక్టర్, ఏజన్సీ సర్వే యూనిట్ వారి కార్యాలయములో తెరువబడును.

ఆసరమైన టెండరు ఫారములు ఈ కార్యాలయమునుండి దరఖాస్తు మీద ఆఫీసు పనివేళల రోజులో పొందవచ్చును.

(సం) పి. ఉమామహేశ్వరరావు,
అసిస్టెంటు డైరెక్టర్,
ఏజన్సీ సర్వే యూనిట్, భద్రాచలం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

జనరల్ సూపరింటెండెంటు, పి.డబ్ల్యు. వర్క్సుషాపు, సీతానగరం, (పయా రాజేపల్లి, గుంటూరుజిల్లా వారిచే ఈ దిగువ నుదహరింపబడిన నిరుపయోగమైన వాహనములు అమ్మకపు నిమిత్తమై తేది 5—9—1972 సాయంకాలము 3 గంటల వరకు సీల్డు టెండర్లు కోరడమైనది.

1. లేండ్‌రోవరు ఏ.పి.టి. 1417... 1
2. డాడ్జి చేస్ ఎ.పి.టి. 4315... 1
3. షార్ట్ జీపు ఏ.పి.ఎస్ 4957... 1
4. జెడ్‌పార్టు లారీ ఏ.పి.టి. 4314... 1
5. లారీ ఎ.పి.టి. 2688... 1

తేది 26—8—1972 సాయంత్రము 4 గంటలవరకు రు. 5—16 పైసలు (అదు రూపాయల పదహారు పైసలు) చెల్లించి టెండరు షెడ్యూలును ఈ దిగువ పంతకపు వారినుండి పొందవచ్చును.

పోస్టుద్వారా టెండరు షెడ్యూలు పొందగోరువారు అదనముగా ఇంకొక రూపాయి ఏబది పైసలు చెల్లించవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

(టి. జె. విల్సన్)
జనరల్ సూపరింటెండెంటు,
పి.డబ్ల్యు. వర్క్సుషాపు డివిజన్,
సీతానగరం, గుంటూరు జిల్లా.

కరంస్నేహితులు

ఎందుకు మీతో నిరువ్యాహం ? బుజ్జిలతో ఉన్నది ప్రాత్యాహం విపరములకు 35 పైసా. స్టాంపులు పంపుతూ వ్రాయండి. సుమిత్ర, 27—6—6 పటాకం రోడ్డు, విజయవాడ—2.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింద పూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వార పత్రిక మరియు భారతిని వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
పూళ్ల	పశ్చిమగోదావరిజిల్లా
కామవరపుకోట	,,
ఉండి	,,

మేనేజరు, ఆంధ్రపత్రిక.

దక్షిణ మధ్య రైల్వే

పబ్లిక్ నోటీసు

కర్నూలు టౌన్ స్టేషనువద్ద వార్షిక లైసెన్సు ఫీజు రు 3936/— లతో శాఖాహార, మాంసాహార ఫలహారశాలల కాంట్రాక్టుకు అనుభవము గల హోటలు యజమానుల నుండి, స్థానికి చెందిన కేటరింగ్ సంస్థల నుండి, రిజిస్టర్డు కో ఆపరేటివ్ సొసైటీ ఆఫ్ వెండర్స్, స్వయంసేవా సంస్థలు, మహిళా సంస్థల నుండి దరకాస్తులు కోరబడుచున్నవి. లైసెన్సు ఫీజు కాంట్రాక్టు కాలములో ఎప్పుడైనను, మొదటి నుండి కూడ మార్పు చేసే అవకాశం వుండును. దరకాస్తులు ఈ క్రింది సంతకపుదారునికి 2—8—1972వతేదీలోపు అందవలెను. కాంట్రాక్టు షరతులు, విబంధనలు పనిగ్లైలు పూర్తి వివరములను ఈ క్రింది సంతకపుదారుని నుండి పొందవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్,
(కమర్షియల్) సికింద్రాబాద్.
Pub. 171/72-73

ప్రకటన

"ఉదయభాను ప్రొడక్షన్స్" పేరిటవిజయవాడలో నడపబడుతూ, హైదరాబాద్‌లో రిజిస్టరు చేయబడిన సంస్థలో భాగస్వాములైన బి. సూర్యనారాయణ ఎం. కాం. ఎల్. ఎల్. బి. (బి. ఎల్. ఎల్.) జెవాలయంపేట, సత్యనారాయణపురం, విజయవాడ—11, తమకూ, శ్రీమతి బి. సరోజిని సీతారామ్ బి. ఎ., (భర్త శ్రీ బి. సీతారామయ్య బి. ఎ. బి. ఎల్.) 40/416—బి, ఈశ్వరనగర్ కర్నూలు వారి మధ్య జరిగిన భాగస్వామ్యపు ఒప్పందము సంబంధి (పార్టనర్‌షిప్)ది 16వ తేది, జూలై 1972వ దినమించుకొన్నదియన అందరికీ ఈ నోటీసు మూలముగా తెలియజేయడమైనది. ఆ సంస్థ నుండి శ్రీ బి. సూర్యనారాయణ తప్పుకోవడమైనది. ఆ సంస్థకు చెందిన యిచ్చి పుచ్చుకొను సర్వ వ్యాపార వ్యవహారముల లావాదేవీలు నడుస్తుతము, ఇక ముందు కూడ "ఉదయభాను ప్రొడక్షన్స్" అనే సంస్థను నిర్వహించు చున్న శ్రీమతి బి. సరోజిని సీతారామ్‌గారే చూచుకొనవలసి ఉన్నది.

"ఉదయభాను ప్రొడక్షన్స్" పేరిట శ్రీమతి బి. సరోజిని సీతారామ్ బి. ఎ., జరిపే ప్రతి చర్యకు, నడిపే వ్యాపార వ్యవహారములకు శ్రీ బి. సూర్యనారాయణ ఎం.కాం.యల్.యల్.బి. (బి. ఎల్. ఎల్) యేమాత్రము బాధ్యులుకారు అని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(సం.) బి. సూర్యనారాయణ,
విజయవాడ, 19—7—72.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషను

1961 అప్రెంటీసెస్ కొరకై నడుపబడు XVII అఖిలభారత ట్రేడ్ టెస్ట్ యీ రాష్ట్రము నందు తేది 27—9—1972 నుండి 30—9—1972 వరకు యీ క్రింద తెలుపబడి ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూషనులలో నడుపబడును.

1. హైదరాబాద్.
2. నిజామాబాద్.
3. వరంగల్లు.
4. విజయవాడ
5. విశాఖపట్నం.
6. కాకినాడ.
7. అనంత పూరు.
8. నెల్లూరు.

గా ట్రేడ్‌టెస్టులందు యీ రీక్షలో కన్పిన అప్రెంటీసులు కూడా ప్రభుత్వ ఖజానాలో యీ క్రింద వివరించిన ఖాతాకు చలానా రూపములో నిర్ణీత పన్నులు రు.5/—(రూపాయిలు అయిదు మాత్రము) చెల్లించి యీ పరీక్షలకు హాజరుకావిస్తుండెదరు.

"XXXII - Misc. Social and Developmental Organisation a) Labour and Employment 3 Receipt of Employment and Training Department Apprenticeship Examination Fee."

జరుగుతున్న చలానాలు కూడా చేర్చి, అభ్యర్థి లోగడలో ట్రేడ్‌టెస్టుకు హాజరైన ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్‌కు తేది 1—9—1972 నాడు లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను.

కావలసిన యితర వివరములకు అయా ఐ.టి.ఐ. నకు (ట్రేడ్ టెస్టింగ్ సెంటరులకు) చెందిన ప్రిన్సిపాల్స్‌ను పొందవచ్చును.

(సం) వరప్రసాద్ రావ్.
డైరెక్టర్ & స్టేట్ అప్రెంటిస్‌షిప్ అడ్వయిజర్, డిపార్టుమెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్.
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

మహబూబ్‌నగర్ జిల్లా పాలెం గ్రామం సర్వ హరిజన కాలనీకి ముఖ్యమంత్రి ఈమధ్య ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం.

మంత్రి శ్రీ మదన్‌మోహన్ అసెంబ్లీకి గైరు హాజరు

అన్ని పక్షాల సభ్యుల ఆగ్రహం: ఆలస్యంగా వచ్చిన తర్వాత మంత్రి క్షమాపణ

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై. 19: తనపేరిట వున్న ప్రశ్నకు జవాబు ఇవ్వవలసిన సాంకేతిక విద్యాశాఖమంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్ నేడు శాసనసభలో హాజరుకానందుకు అన్ని పక్షాలకు చెందిన పలువురు సభ్యులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

అగ్నిగుండాల గనులను గూర్చి ప్రశ్నోత్తరాల కార్యక్రమం ముగిసే సమయంలో ఒక ప్రశ్న వచ్చింది. ఈ ప్రశ్నను శ్రీ ఎస్. వారిరెడ్డి (కమ్యూ) వేయగానే అధ్యక్షస్థానంలో వున్న సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి, సభ్యుల సమాధానం విమానాలి శ్రీ మదన్‌మోహన్ కోరారు. మంత్రుల స్థానాల వైపు తిరిగి చూచారు. కాని ఆ స్థానాలలో శ్రీ మదన్ మోహన్ కనిపించలేదు.

సభాపతి. సభ్యులు మంత్రి సభలో మరెక్కడైనా వున్నారేమోనని కొన్ని క్షణాలు సభంతా కలయజూశారు. కాని మంత్రి జాడ లేక పోయేసరికి సభ్యులు ఒక్కుమ్మడిగా లేచి ఇది చాలా అభ్యంతరకరమైన, అగౌరవమైన విషయమని తీవ్రంగా ఆక్షేపణలు తెలియజేశారు.

ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు మధ్య కొంత ఘర్షణ కూడా జరిగింది.

సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి ఇప్పుడు కర్తవ్యం ఏమిటన్న దోరణిలో ముఖ్యమంత్రి వైపు చూడగా, ఇదంతా గమనిస్తున్న ముఖ్యమంత్రితేచి సాంకేతిక విద్యాశాఖమంత్రిబహుశా ఢిల్లీవెళ్లినట్లున్నదని డిల్లీవెళ్లివుంటేసభలోతన కర్తవ్య నిర్వహణ బాధ్యత మరొక మంత్రి ఎవరికైనా అప్పగించి వెళ్లేవారని, అలా జరుగలేదంటే ఆయన ఢిల్లీ వెళ్లలేదని కూడా భావించవచ్చునని, ఏ విషయమూ ఆయన సభకు వచ్చిన తర్వాత తెలుసుకో వచ్చునని అన్నారు.

అంతకంటే ముందుగానే సభ ఏ నిర్ణయానికైనా రావడం పబ్బు కాదేమోనని అభిప్రాయాన్ని శ్రీ నరసింహారావు వెలిబుచ్చారు.

శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి (ఎస్. డి. ఎస్): తన అనుమతిని తీసుకుని వెళ్లారా?

ముఖ్యమంత్రి: అడిగివెళ్లఆచారంగాని, అలా చారంగానీ ఇక్కడలేదు.

ముఖ్యమంత్రి యొక్క ఈ బాధ్యారాహిత్యాన్ని శ్రీ బి. రత్నసభాపతి (స్వ. తె.(ప.స)నిరసిస్తూ ఈ విధంగా సభలో ముఖ్యమంత్రి ప్రవర్తించరాదని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి: మీరు మాట్లాడేది చాలా అభ్యంతరకరంగా వుంది.

సభాపతి ముఖ్యమంత్రి స్థానంవైపు తిరిగి. "ఇప్పుడు సభలో ఒకమంత్రి గైరుహాజరైనారు. అటువంటప్పుడు ఏమిచేయాలి?" అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి సలహా ఎందుకని సభ్యులు ప్రశ్నించారు. తాము భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులలో ఆచరించడంకోసం ఏమిచేయాలో ఇప్పుడు సభనుంచి తెలుసుకొనగోరుతున్నామని శ్రీ రంగారెడ్డి అన్నారు.

శ్రీ రత్న సభాపతి: మీరు గైరుహాజరైన మంత్రితో గుణపాఠం చెప్పాలి. ఆయన సభకు క్షమాపణ చెప్పుకోక తప్పదు.

ఇటువంటి సందర్భాలు లోగడ జరిగినవని, ఏ నిర్ణయానికైనా వచ్చే ముందు ఆ మంత్రి హాజరు కాకపోవడానికి గల కారణం తెలిసిటో తెలుసుకోవడం మంచిదని అన్నారు.

మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (కాం.) మంత్రి సభకు సమాలలో రాలకపోవడానికి బలమైన కారణాలు వుండవచ్చు నేమోగాని ఆవిధంగా రాలేనప్పుడు ఈ బాధ్యతను మరొకరికి అప్పగించవలసిన బాధ్యత ఆయనపై వున్నదని అన్నారు. అలా చేయకుండా సభకు వెళ్లకపోతే ఏమిలే అనే విధంగా వ్యవహరించడం సభను ధిక్కరించడం అవుతుందని ప్రజాస్వామ్య పాలనలో ఇది ఆరోగ్యకరమైన విషయం కాజాలదనిఅయనఅన్నారు.

ఈ విధంగా జరిగినప్పుడు ముఖ్యమంత్రి ఆ మంత్రిని రప్పించే విధంగా మాట్లాడడం సబబుకాదని కూడా సభ్యులు హెచ్చరించారు.

సభపదినిమిత్రమైన వ్యవహారంగావరిగణించాలని అయన సూచించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. శ్రీకృష్ణ: ఇట్లా గైరుహాజరు కావడం సభకేగాక, సభాపతికి కూడా చాలా గౌరవం కలిగిస్తున్నదని అన్నారు.

ఈలోగా ముఖ్యమంత్రి, ముందు మంత్రి బాటులో వున్న అంబెసిబట్టి చిన్న రైతు సమస్యపరిష్కారం ఏమిటో తెలుసుకుందామని మళ్లీ అనగా, సభాపతి శ్రీ రంగారెడ్డి ఆవిధంగా చేద్దామని అన్నారు.

ఇంత నిర్లక్ష్యంగా సభలో గైరుహాజరైన మంత్రిని వెంటనే సభనుంచి సస్పెండ్ చేయాలని శ్రీమతి కె. ఉషశ్రీధాయి (రిపబ్లికన్) వాదించారు.

శ్రీ డి. వెంకటేశం (ఎస్. డి. ఎస్.) మంత్రిగారు మాయమై పోయారేమో తెలుసుకోవడం మంచిదని అన్నారు.

ఇంతటితో ఈ వ్యవహారం ముగిసి, సభ ఇతరప్రశ్నల కార్యక్రమం కొనసాగిస్తున్నప్పుడు మంత్రి శ్రీ మదన్‌మోహన్ సభకు వచ్చారు.

ప్రశ్నోత్తరాల సమయం అవుతూనే ఆయనలేని జరిగిన పొరపాటుకు తాము చాలా చింతిస్తున్నామని కొన్ని వ్యక్తిగతమైన కారణాలవలన సకాలంలో సభకు రాలేకపోయానే గాని సభపై అగౌరవంతో కాదని క్షమాపణ చెప్పుకున్నారు.

శాస్త్ర రైల్వేలో రైలు ప్రమాదం

డ్రైవర్, ఫైర్‌మన్ మృతి

లక్ష్మ, జూలై 19: తూర్పు రైల్వే లోని బిచిరా, నిషన్‌గరా రైలు స్టేషన్ల మధ్య ప్యాసింజరు రైలు నిన్న పట్టాలు తప్పినప్పుడు డ్రైవర్, ఫైర్‌మన్ మరణించినట్లు, ఇద్దరు ప్రయాణికులు గాయపడినట్లు తెలుస్తున్నది.

శుక్రవారంనాడు తుఫాను కారణంగా గండ్లుపడిన భద్రక్—కటక్ డబుల్ లైనుకు యింజనీర్లు రిపేర్లు పూర్తిచేశారు.

అయితే రిపేరు చేయబడిన యీ లైనుపై యింజన్ పరీక్షణం చేయవలసి వున్నందున యీ ప్రాంతంలో నడిచే రైళ్ల వేగంపై అధికారులు గట్టి నిషేధాలు అమలు జరుపుతున్నారు. హావుడా—సుద్రాసు మెయిల్ రైళ్లు యింకా షంజలిపూర్—టిటిలోఘర్ మీదుగానే మళ్లింపబడుతున్నాయి.

కర్నూలు పురపాలక సంఘం

అత్యవసర సమావేశానికి కౌన్సిలర్ల అభ్యర్థన

("స్వకీయ విలేఖరి")

కర్నూలు, జూలై 19: కర్నూలు పురపాలక సంఘ సభ్యులు 36 మందిలోను 28 మంది సంతకాలతో ఒక అర్జీని,వైస్—చెయిర్మన్ శ్రీ హనీఫుల్లా షరీఫ్‌మీద అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకుగాను వెంటనే పురపాలక సంఘ అత్యవసర సమావేశాన్నివీర్పాటు చేయాలని కోరుతూ చెయిర్మన్ శ్రీ కె. నాగిరెడ్డిగారికి పంపారు.

పురపాలక సంఘం గత సమావేశంలో వైస్—చెయిర్మన్ సభా సాంప్రదాయ విరుద్ధమైన పదప్రయోగాలు చేశారన్న ఫిర్యాదుతో వీరి అర్జీని తయారు చేశారు.

కర్నూలులో పాట్య గ్రంథాల కొరత

కర్నూలు, జూలై 19: పాటశాలలు తెరచి మూడవ వారం అయినా, విద్యార్థులకు స్థానిక మార్కెట్‌లో ప్రభుత్వం ప్రచురించే పాట్య గ్రంథాలు దొరకడంలేదు. విద్యార్థులు, తల్లిదండ్రులు వీనికోసం అన్ని దుకాణాలకు రోజు వారీ తిరుగుతున్నారు.

దిగువ సీలేరు ప్రాజెక్టు: '75నుంచి విద్యుత్ ఉత్పత్తి మొదలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 19: దిగువసీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టు మొదటి దశ ఉత్పత్తి 1975 మార్చి మాసంలో ప్రారంభం కాగలదని భావిస్తున్నట్లు శాసన సభలో నేడు హోం శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు చెప్పారు.

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి తరపున ఆయన శ్రీ ఎమ్. నాగిరెడ్డి (కమ్యూ) ప్రశ్నకు జవాబిస్తూ ఈ ప్రాజెక్టుకొరకు అంచనా వేయబడిన రు. 54 కోట్ల వ్యయంలో గత మార్చి ఆఖరువరకు రు. 1782 లక్షలు ఖర్చు అయినదని, మిగిలిన దానిలో 1972—73 వ సంవత్సరానికి రు. 990 వేలు కేటాయించబడినదని శ్రీ కృష్ణమూర్తినాయుడు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులతో ఈ ప్రాజెక్టుకు మొదటినుంచి చాలా స్వల్పమైన కేటాయింపులు చేయడంవల్ల ప్రాజెక్టు నిర్మాణం మందకొడిగా సాగి, నిర్మాణంఖర్చు బాగా పెరిగిపోయినదని మంత్రి చెప్పారు.

ఉప ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ఈ ఏడాది కేంద్రంనుంచి ఇందుకొరకు రు. 6 కోట్లు సహాయం అందుతుందని ఆశిస్తున్నామని మంత్రి అన్నారు.

ఆ తరువాత ఆయన ఒక సావధాన తీర్మానానికి జవాబిస్తూ, సైలేరు విద్యుత్ ప్రాజెక్టునుంచి ఆంధ్రకు కూడా కొంత విద్యుత్తు అభించాలని ప్రధాన మంత్రికి ముఖ్యమంత్రి జూన్ మాసంలో వ్రాసిన లేఖకు ఇంకా జవాబు రాలేదని, సైలేరి ప్రాజెక్టునుంచి కొంత విద్యుత్తు ఆంధ్రకు రావాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా పని చేస్తున్నదని శ్రీ కృష్ణమూర్తినాయుడు చెప్పారు.

ఈ సావధాన తీర్మానాన్ని శ్రీ సి. వి. కె. రావు (ఇం) ప్రతిపాదించారు.

—:o:—

డాకా, జూలై 19: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రత్యేక ప్రతినిధి శ్రీ పి. ఎన్ హక్సర్ నేడిచ్చట హుటాహుటాలా బంగ్లాదేశ్ నాయకులతో తన సమాలోచనలు జయప్రదమైనవన్నారు.

శ్రీ హక్సర్ నాలుగు రోజులు ఇక్కడ ఉండి, సమాలోచనలు ముగించుకొని ఢిల్లీకి బయలుదేరుతూ విలేఖరులతో మాట్లాడుతూ ఈ సంగతి చెప్పారు. ఆయన నేడు రెండవ దఫాప్రధాని వూక్ ముజిబుర్ రహమాన్‌ను కలుసుకున్నారు.

(8వ కాలం తరువాయి)

గీతమాలిక 8.00 నడుస్తున్న చరిత్ర 8.15 వి. ఆర్. ధనం 9.15 సంక్షిప్త శబ్దచిత్రం 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

214.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లా తేరేనామ్ 4.05 కర్ణాటక సంగీతం 7.20 నవ్వుల పువ్వులు 7.35 ఫిల్మిగానే 7.50 రేడియో కళాశాల 8.10 కర్ణాటక సంగీతం 8.25 చిత్రసీమ 9.00 సందర్శన్ ఫోన్ : సరోద్

మ. 2.00 వాద్య సంగీత్ 2.30 ఫిల్మిగానే 2.30 బహునోన్ కెలియే

సా. 5.30 సుగం సంగీత్ 5.45 ఫిల్మిగానే 6.40 వైశ్యా ప్రవంతి 7.05 లలిత సంగీతం 7.20 చిత్రసీమ 8.25 సుగం సంగీత్ 9.00 సైరంగ్ 9.30 శాస్త్రీయ సంగీత్ 9.45 సైరంగ్ 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పాలం పనులు 6.55 ప్రబోధ గేయాలు 7.15 గాంధిమార్గం 7.25 జి. ఎస్. బాల సుబ్రహ్మణ్యం 9.20 హైదరాబాద్ నవ మ.11.45 పాటశాలలకు 12.05 దత్తాడ పాండురంగరాజు 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 సపిడిసంటలు 1.30 తరుణీమండలి 2.10 ఉన్నత పాటశాలలకు

సా. 5.30 దత్తాడ పాండురంగరాజు 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 సద్యస్పటనం 6.25 వ్యవసాయదారులకు 6.30 చిత్రతరంగిణి 6.55 కబుర్లు 7.15 పంటసీమలు 8.00 నడుస్తున్న చరిత్ర 8.10 ఈ మానుపొట 8.15 ఉభయ కుశలోపరి 8.30 ఫిల్మ్ సంగీతం 9.15 సంక్షిప్త శబ్ద చిత్రం 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ

416.7 మీ

ఉ. 5.55 వందేమాతరం 6.35 గాంధి లంజరి 7.45 మెల్లిపై 7.45 జేబి గాయత్రి వీణ 9.04 చిత్రగానం

మ. 11.50 వాద్య సంగీతం 12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 వాద్య సంగీతం 12.50 పి. భానత 1.04 స్త్రీలకు 1.30 వాద్యస్వరం 2.30 ఎస్. ప్రేమ 3.04 మెల్లిపై

సా. 5.04 వాద్యస్వరం 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8.04 నాటిక 8.20 పుస్తక సమీక్ష 8.55 మెల్లిపై 9.30 సంగీతోపన్యాసం 10.30 హిందూస్తానీ సంగీతం 11.04 ప్రసార సమాప్తి.

సన్నకారు రైతులకు బ్యాంకుల ఋణాలు

బ్యాంకుల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19: సన్నకారు రైతులకు బ్యాంకులు ఋణాలు సంతృప్తికర సమస్య గురించి జూలై 17వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వాణిజ్య బ్యాంకుల ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి సహకార శాఖామంత్రి, రిజర్వు బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో జరిపిన ఒక సమీక్ష ప్రకారం 1969 లో రాష్ట్రంలో బ్యాంకు ఋణాల మొత్తం 17 కోట్లు కాగా 1971 లో యీ మొత్తం 36 కోట్లకు పెరిగినట్లు తెలిసింది. స్టేట్‌బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వంటి బ్యాంకుల సహకారంతో తప్ప మిగిలిన బ్యాంకులు సన్నకారు రైతులకు ఎంత మేరకు ఋణాలు యిచ్చినదీ వెంటనే తెలియ రాలేదు. ఈ బ్యాంకులు యిచ్చిన ఋణాలు మొత్తం 25 శాతం అయితే ఎకరాలలోపు రైతులకు, 50 నుండి 60 శాతం వరకు 10 ఎకరాల వరకు గల రైతులకు యివ్వబడినవి.

బ్యాంకుల జాతీయం తరువాత బ్యాంకులు వ్యవసాయ రంగంలో యిచ్చిన ఋణాల మొత్తం సంతృప్తికరంగా వున్నప్పటికీ, యీ ఋణాలు పెద్ద రైతులకు యివ్వబడినవో, లేక చిన్న రైతులకు యివ్వబడినవో తెలుసుకోవడం ముఖ్యమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం అందు బాటులో వున్న అంబెసిబట్టి చిన్న రైతులకు తక్కువ మొత్తాలు అందుతున్నాయని యిటువంటి పరిస్థితి కొనసాగితే లసం, తృప్తి పెరుగు తుందని అన్నారు.

సరియైన పరిస్థితిని తెలుసుకొనటానికీ, కనీసం భవిష్యత్తులోనైనా చిన్న రైతులకు సహాయం జరిగేటట్లు చూడటానికి బ్యాంకులు, ప్రభుత్వమూ ఏమి చేయటానికి వీలున్నదో పరిశీలించటానికి యీ సమావేశం ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి అన్నారు.

ఇంతవరకు బ్యాంకులు జరిపిన కృషి ఏమిటో, భవిష్యత్తులోనైనా చిన్న రైతులకు సహాయం జరిగేటట్లు చూడటానికి బ్యాంకులు, ప్రభుత్వమూ ఏమి చేయటానికి వీలున్నదో పరిశీలించటానికి యీ సమావేశం ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి అన్నారు.

ఇంతవరకు బ్యాంకులు జరిపిన కృషి ఏమిటో, భవిష్యత్తులో ఎలుపంటివైనా అవలంబించగలవో బ్యాంకుల ప్రతినిధులు వివరించారు.

కనీసం పది సంవత్సరం అంతరైనా బ్యాంకులు యిచ్చే ఋణాలలో 80 శాతం మొత్తం సన్నకారు రైతులకు అందేటట్లు చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. వివిధ ప్రాంతాల మధ్య గల అసమానతను తొలగించాలని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

సన్నకారు రైతులకు ఋణాలు సంతృప్తికరంగా అందుటంలో గల యిబ్బందులను గురించి యీ సమావేశంలో చర్చించారు. ఈ అంశం తాము అర్థం చేసుకొనగలమని, ఋణాలు సమూలు చేయడం పైనవే ఏ ఋణసహకారమైనా ఆధారపడి వున్నదని ముఖ్యమంత్రి అన్నారు. ఋణాల వసూలు సమయంలో ప్రభుత్వం పూర్తిగా సహకరించగలదని కూడా ముఖ్యమంత్రి హామీఇచ్చారు.

దినఫలం

శుక్రవారం జులై 21

హైదరాబాద్—ఎ

405.4 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.04 మంగళ 6.10 భక్తిరంజని 6.40 సూక్తి ముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 6.55 పాడి పంటలు 4.15 గాంధి మార్గం 7.25 కీర్తనం 4.45 వి. ఆర్. ధనం 8.20

ఐ. చెల్లాయి : వీణ మ. 11.45 పాటశాలలకు 12.05 ఐ. చెల్లాయి : వీణ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 చిత్రసీమ 1.30 తరుణీ మండలి 2.10 ఉన్నత పాటశాలలకు

సా 5.30 విజయవాడ వలె 6.05 ప్రాంతీయవార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.00 అవగ అవగ 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.45

(మిగతా 6వ కాలంలో)

అనంతపురం మునిసిపాలిటీ

ప్రకటన

1965 సంవత్సరము ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షనులు 81 (1) 114, 115, 116, 117, 118, 119 క్రింద మరియు సదరు సెక్షనుల క్రింద జారీ చేయబడిన అడ్వర్టయిజుమెంటు పన్ను విధింపు నియమాల నిబంధనలకు లోబడి, అనంతపురం మునిసిపల్ ఏరియాలో ఈ క్రింది షెడ్యూలులో వివరించిన రేట్లు ప్రకారము అడ్వర్టయిజుమెంటు పన్ను వసూలు చేయుటకు నెం 182 గల తే 30—6—72 తీర్మానములో ఆమోదించియున్నారు. సదరు తీర్మానము ప్రకారము మునిసిపాలిటీ చట్టములోని 81 (2) వ చట్టము ప్రకారము మునిసిపాలిటీ ఏరియాలో అడ్వర్టయిజుమెంటు పన్నులో తే 1—10—72 నుండి వసూలు చేయదలచినారు. అందుచే అనంతపురం పురజనులందరికీ యిందుమూలముగా తెలియచేయడ మేమనగా సదరు పన్ను విధింపు విషయమై ఏవిధమైన సలహాలుగాని అభ్యంతరములుగ

సిమ్లా ఒప్పందం ప్రధాని దేశానికి చేసిన అపకారం

జనసంఘ్ కార్యవర్గ ప్రత్యేక సమావేశం తీర్మానం

న్యూఢిల్లీ, జూలై 19 : సిమ్లా ఒప్పందాన్ని "అమానుషమైన ఒప్పందం"గా పేర్కొని అది తమకు ఆమోదయోగ్యంకాదు అని స్పష్టంగా ప్రకటించవలసిందిగా విశ్వ జనసంఘం దేశ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన జనసంఘ కార్యవర్గ సమావేశం, ఆమోదించిన ఒక తీర్మానం ద్వారా, జనవాక్య సేకరణ జరిపించి తద్వారా సిమ్లా ఒప్పందానికి ప్రజల ఆమోదం లభించవ పక్షంలోనే, ఒప్పందాన్ని ధ్రువీకరించవలసిందని జనసంఘ పార్టీ భారత రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది.

ఈ తీర్మానాన్ని పార్టీ అధ్యక్షుడు బ్రహ్మానంద్ కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ పత్రికలకు విడుదల చేశారు.

"సిమ్లా ఒప్పందంపై సంతకం చేసి దేశానికి ప్రధాన మంత్రి గొప్ప అపకారం చేశారు" అని ఆ తీర్మానం విమర్శించింది. "అగ్రరాజ్యాల ఒత్తిడికి శ్రీమతి గాంధి లొంగిపోయారని స్పష్టం అవుతున్నది." అని కూడా ఆ తీర్మానంలో విమర్శించారు.

శ్రీ డి. పి. ధర్ మాస్కో పర్యటన, సోవియట్ అధ్యక్షుడు శ్రీ పాడ్గోర్నీ కార్యక్రమం ముందున్న విర్ణయించబడకుండానే కలకత్తాలో ఉంటే విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో సంభాషణలు జరపటం, పీటర్నిటినిబట్టి, అధినాయక సంభాషణలలో "ఉదారంగా" ఉండవలసిందని భారత్‌కు రష్యా సలహా ఇచ్చినట్లు స్పష్టంగా సూచిస్తున్నదని, తీర్మానం ఉదహరించింది. పాకిస్తాన్ పైన, అమెరికా మొగ్గు జగత్ ప్రసిద్ధమైనదే అని పేర్కొన్నది.

ఒప్పందం సాధించబడటంలో సహాయపడినందుకు రష్యా అమెరికాలకు ప్రెసిడెంట్ భుట్టో, తక్షణమే నిరిగా కృతజ్ఞతలు తెల్పటం కేవలం ఒక సంప్రదాయ పాటించేందుకు తెల్పినవికాదు అని పై తీర్మానం మాచించింది.

ఒప్పందం పూర్తిగా లొంగిపోవటం, అమ్ముడు పోవటం అనితీర్మానం విమర్శించింది.

ప్రధాన మంత్రి దేశాన్ని అధోగతి పాలు చేశారు. తాష్కెంటు చరిత్ర, ఇంకా పునరావృతమైన రీతిలో పునరావృతం కావించబడింది.

ఎప్పుడో తేలిపోయిన కాశ్మీర్ వివాదం వ్యవహారం క్రొత్త అనితీత పరిస్థితులు కల్పించబడినై. పాకిస్తాన్‌ను అందులో ఒక పార్టీగా గుర్తించబడింది. జపాన్‌లో గెల్చిన పెద్ద భూభాగాలను "చర్చ వేదికవద్ద ఒక్క కాగితం ముక్కకోసం అని దాటుకు వదిలివేశారు. ప్రధాన మంత్రి కాశ్మీర్‌లో పాకిస్తానీ దురాక్రమణ వైదొలగవలసిన అనే సమస్యతో సహా అనేక సమస్యలను ప్రస్తావించను కూడాలేదు. అదే విధంగా పాకిస్తాన్ భారత్‌కు ఇవ్వవలసిన నైతిక కోట్ల రూపాయలు పైగా మొత్తాన్ని రాబట్టుకొనే సమస్యలను కూడా ప్రధాని ప్రస్తావించలేదు, అని ఆ తీర్మానం విమర్శించింది.

ఒప్పందానికి వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమం

సిమ్లా ఒప్పందాన్ని వ్యతిరేకించుటకు జనసంఘ్ విస్తృత కార్యాచరణ పథకం ఒకటి ప్రకటించింది. దీనిబట్టి యుద్ధంలో గెల్చిన పాకిస్తాన్ భూభాగాలను తిరిగి అప్పగించటాన్ని ప్రతిఘటించుటకు కార్యక్రమాన్ని కూడా ప్రకటించింది.

దేశంలో వివిధ ప్రాంతాల నుంచీ, జనసంఘ్ వాలంటీర్లు రాజస్థాన్ పంజాబ్‌లలో భారత్ పాక్ సరిహద్దు వద్దకు జట్లుగా వచ్చి భారత పైన్యం స్వాధీనం చేసుకున్న ప్రాంతాలలోకి ప్రవేశిస్తారు. అధికారులు విధించే ఆంక్షలను ఉల్లంఘించటం జరుగుతుంది. అటువంటి వాలంటీర్ల మొదటి జట్టుకు పార్టీ అధ్యక్షులు శ్రీ అటల్‌బిహారీ వాజపేయీ నాయకత్వం వహిస్తారు.

జూలై 5న రాజస్థాన్‌లో బార్మేర్ ప్రాంతానికి ఆవతలవున్న గాద్రా నగరంలోకి ప్రవేశించుటకు శ్రీ వాజపేయీ వాలంటీర్లకు నాయకత్వం వహిస్తారు.

అయితే శ్రీ వాజపేయీ వాటాత్తుగా కడువులో వుండుకు మొన్న ఆసుపత్రిలో చేరటం జరిగింది. ఆయనను వైద్యులు కదలవద్దని సలహాయిస్తే పరోక్ష అగ్ర నాయకుడు జూలై 25 జట్టుకు నాయకత్వం వహిస్తారు.

మరొక జట్టుకు ఆగస్టు 15న, పార్టీ ఉపనాయకుడు శ్రీ జగన్నాథరావు జోషి నాయకత్వం వహిస్తారు. షకర్‌పూర్ ప్రాంతంలోకి వెళ్లే వాలంటీర్ల బృందాన్ని ఆయన నడుపుతారు.

పార్లమెంటు సమావేశం ఆరంభంకాకముందు జూలై 31న పార్లమెంటు భవనం వెలుపల బహిరంగమైన ప్రదర్శన సిమ్లా ఒప్పందాన్ని రద్దుచేసికోవలసిందిగా కోరుతూ జరపాలని సంకల్పించబడింది.

కాని తర్వాత పరిస్థితి నిరాహారదీక్షలు, ధర్నాలు, సత్యాగ్రహాలు, దేశంఅంతటా, తమ సీటు స్థాయివరకు జరుగుతాయి. జాతీయ, రాష్ట్ర నాయకులు విస్తృత పర్యటనలు జరుపుతారు.

ఒప్పందం ధృవీకరణకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం సమీకరించుటకు బహిరంగ సభలూ, ప్రదర్శనలు, పర్య సమావేశాలు నిర్వహించబడతవి.

—:o:—

ఏటూరునాగారంలో ఒకవ్యక్తి కాల్చివేత

అతివాదుల దుష్కృత్యం

హైదరాబాదు, జూలై 19: వరంగల్ జిల్లాలోని ఏటూరునాగారం గ్రామంలో 16 వ తేదీ రాత్రి గడ్డం బాయ్య అనే వ్యక్తిని కొందరు అతివాదులు తుపాకితో కాల్చి చంపివేసినట్లు ఇక్కడికి అందిన అధికారిక సమాచారం వల్ల తెలిసింది. ఈ అతివాదుల ముఠాకు అమ్మిలి చిన్ని నాయకత్వం వహించాడట.

తుపాకితో కాల్చి చేయడానికి ముందు బాయ్యను అతివాదులు ఇంట్లోనుంచిబయటకు ఈడ్చుకుని వచ్చారని, ఆ పిదప కాల్చివేశారని, బాయ్య కొడుకును కూడా సివరితంగా కొట్టారని తెలిసింది.

ఈజిప్టు నుంచి రష్యా నిపుణులకు ఉద్వాసన

కైరో, జూలై 19: సోవియట్ సైనిక నిపుణులను, సలహాదారులను ఈజిప్టు వెడిచి వెళ్ళవలసిందిగా కోరినట్లు అధ్యక్షుడు శ్రీ అన్వర్‌సాదత్ నిన్న రాత్రి ప్రకటించారు.

సోవియట్ సైనిక నిపుణుల, సలహాదారుల కార్యకలాపాలను జూలై 17వ తేదీ నుంచి అంతమొందించినట్లు అధ్యక్షుడు శ్రీ సాదత్ నిన్న ఉదయం ఆరబ్ సోషలిస్టు యూనియన్ కేంద్ర సంఘానికి తెల్పారని వార్తాసంస్థ పేర్కొన్నది.

"సాయుధ దళాలలోని మన పుత్రులకు సోవియట్ నిపుణులు నిర్వహిస్తున్న పనులన్నీ నిర్వహిస్తారు"అని కూడా అధ్యక్షుడు అన్నారు.

1967 జూన్‌లో ఆరబ్—ఇజ్రేలీ యుద్ధానంతరం సమీక్ష చేయబడిన సోవియట్ పరికరాలు సైనిక సామగ్రులు ఈజిప్టు అస్త్ర అవుతాయనీ, అని ఈజిప్టు యన్ సైన్యాధ్యక్ష వర్గం ఆదినంలో ఉంటాయనీ అధికారులు చెప్పినట్లు డా ఎ. ఎస్. పి. తెల్పింది.

భవిష్యత్తు సంబంధాలను గూర్చి చర్చించేందుకు పైత్ర ఒప్పందం క్రింద ఈజిప్టీయన్—సోవియట్ సమావేశం జరగాలని శ్రీ సాదత్ ప్రతిపాదించినట్లు వర్తమానియా వార్తా సంస్థ పేర్కొన్నది.

బొంబాయి, జులై 19 : మహారాష్ట్ర ప్రభుత్వం వార్షిక సంచర్య ప్రణాళికకు పెట్టుబడి రు. 1001 కోట్లు కాగలదని, ఇది ఆదిలో నిర్ణయించిన కోటా అని ముఖ్య మంత్రి శ్రీ వి. పి. నాయక్ శాసన సభలో ప్రకటించారు.

నిధుల కొరతవల్ల జైళ్లశాఖ పథకాలు అమలుకు ఆటంకం

శాసనసభలో మంత్రి కృష్ణమూర్తి నాయుడు వెల్లడి: జైళ్లశాఖ పద్దుల ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19 : సాంఘిక సమస్య అయిన నేరనిరోధంలో ప్రముఖ పాత్ర వహించే జైళ్ళశాఖకు ప్రణాళికలో ప్రాధాన్యత లభించకుండా ఉన్న పరిస్థితిని గూర్చి పోలీసు, జైళ్ళశాఖల మంత్రి శ్రీ వాసి రెడ్డి కృష్ణమూర్తినాయుడు నిన్న శాసన సభలో ప్రస్తావిస్తూ ఈ విధంగా శాసన నిస్మరించే పక్షంలో సంఘ సంస్కరణల సంబంధమైన లక్ష్యాలు నెరవేయని అన్నారు.

రు. 1,42,12000ల జైళ్ళశాఖ పద్దును మంత్రి ప్రతిపాదిస్తూ విధుల కొరత వలన ఈ శాఖ చాలా పథకాలను అమలు పరచలేక పోతున్నదని తెలియజేశారు.

1972—73 వార్షిక ప్రణాళికలో సాంఘిక రక్షణ కార్యక్రమాలకు రు. 30 లక్షలు మాత్రమే కేటాయించ బడ్డాయి. ఈ శాఖకు కేటాయించిన ప్రణాళిక నిధులు అంత చెప్పుకోతగ్గవి కాదు. కేటాయింపులు చేయడంలో సముచితమైన ప్రాధాన్యతను యివ్వనట్లయితే అమకువ మేరకు అభివృద్ధి సాధించడానికి వీలుపడదు. కేటాయించిన ఈ కొద్ది మొత్తం కేవలం ప్రాణేష్ ధృవీకృత పాటశాల పథకాలకు సముకూర్చబడింది. జైళ్ళ కార్యక్రమాలు ప్రణాళిక క్రిందకు రావడం లేదు. తత్ఫలితంగా శిక్షణ పునరావాస కార్యక్రమాలను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వ పరిశీలనలో ఉన్న పెద్దు పథకాలు చేపట్టడానికి వీలుకలేదు. నేరస్థులతో వ్యవహరించే విధానంలోని కొత్త పద్ధతులు మూలంగాను, జైళ్ళ వ్యవస్థ విధానము, శిక్షణ కార్యక్రమాల పద్ధతులు, నేరస్థులను చూచే విధానము మూలంగాను నేరాలు చేసే అలవాటు చివరకు తగ్గిపోవచ్చును. సాంఘిక రక్షణ కార్యక్రమాలలో నేరనిరోధ రంగానికి చెందిన అధ్యయన, పరిశోధనల ప్రాముఖ్యాన్ని విస్మరించడానికి వీలులేదు"అని మంత్రి అన్నారు.

మంత్రి సభకు సమర్పించిన నివేదికలో జైళ్ళశాఖ నిర్వహణ గూర్చి ఈ విధంగా అన్నారు. ఇంతవరకు తెలంగాణా జైళ్ళలోని కైదీలకు వారానికి ఒకసారి హాంపోరము ఘటించే వారు. ఆంధ్రప్రాంతంలోని జైళ్ళలో కూడా 1971 ఏప్రిల్ నుండి కైదీలకు ఆ విధంగానే హాంపోరం ఇవ్వడం జరుగుతోంది.

జైళ్ళలోనూ, బాలల సంస్థలలోనూ వుండబడిన వారికి భోజనం దుస్తులు, వసతులు, వైద్య సౌకర్యము, విద్యాశిక్షణ, సదుపాయాల కోసము ఈ మొత్తంలో ఎక్కువ భాగం వ్యయ పరచ బడుతోంది.

"ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద 172 జైళ్ళు ఉన్నాయి. వాటిలో నాలుగు సెంట్రల్ జైళ్ళు, 7 జిల్లా జైళ్ళు, రెండు ఆరు బయలు జైళ్ళు ఒకటి స్త్రీ రాష్ట్ర జైలు, 158 సబ్ జైళ్ళు ఉన్నాయి. సెంట్రల్ జైళ్ళ సంఖ్య తగ్గింది. 1971 లోని నిజామాబాద్ సెంట్రల్ జైలుస్థానాని జిల్లా జైలు స్థాయికి తగ్గించడమే ఇందుకు కారణం.

రాష్ట్రంలోని నాలుగు సెంట్రల్ జైళ్ళలోనూ కైదీలకు వడ్రంగము, నేతపని, దర్జీపని, కమ్మరము, పాదరక్షల తయారీ, కంబళ్ళ తయారీ, ముద్రణ, పుస్తకాల బైండింగ్, మున్నగు వృత్తులలో శిక్షణ ఇవ్వబడుతోంది. హైదరాబాద్ సెంట్రల్ జైలులో పది పరమగ్గాలు, రాజమండ్రి సెంట్రల్ జైలులో 13 పరమగ్గాలు, ఏర్పాటు చేయబడి పని చేస్తున్నాయి. పరంగల్లు సెంట్రల్ జైలుకు 20 పరమగ్గాలు సెంక్షన్లబడ్డాయి. ఈ పర మగ్గాలకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు ఇవ్వడానికి సంబంధించిన పని చేపట్టబడుతున్నది. విద్యుచ్ఛక్తి పని పూర్తి అయిన వెంటనే పరమగ్గాలు పనిచేయడం ప్రారంభించును. వికాఖపట్టణం సెంట్రల్ జైలులో త్వరలోనే 18 పరమగ్గాలు ఏర్పాటు అవుతాయి. విద్యుచ్ఛక్తి ద్వారా జరిగే నేత పనిలో ఈ జైళ్ల కైదీలకు శిక్షణ ఇవ్వగలరు. సికింద్రాబాదు, నిజామాబాద్, కరీంనగర్, నెల్లూర్లలోని ఒక టుప అరుగతి జైళ్లలో లాండ్రీ, వడ్రంగం, నేతపని, నవ్వారు నేత మొదలైన వాటిలో శిక్షణ సౌకర్యాలు ఉన్నాయి. విద్యావంతులైన కైదీలకు పని కల్పించడానికిగాను హైదరాబాదు, రాజమండ్రి సెంట్రల్ జైళ్లలో 1966 లో ప్రారంభించిన ముద్రణ యూనిట్లు రెండు ముద్రణాశాల పర్యవేక్షణ క్రింద సంతృప్తికరంగా పనిచేస్తున్నాయి. సెల్ కాలంనాటి జైలు పరిశ్రమలను నడపడంలో ఎక్కువ ఆటంకాలు ఉన్నప్పటికీ, 1971—72 లో రు. 13.5 లక్షల ఆదాయాన్ని పొందగలిగింది. కైదీల పునరావాసం నిమిత్తం వారికి ప్రయోజనకరమైన పరిశ్రమలలో శిక్షణ ఇవ్వడమేకాకుండా విడుదల అయారిలో నాణ్యత ఉంటేట్లు చూడడంలో అధిక శ్రద్ధ వహించబడుతున్నది. అయారైన విడుదలకు ప్రభుత్వ శాఖలుండి గిరాకీ పెరగడమే కాకుండా ప్రజలుండి కూడా గిరాకీ అధిక మవుతున్నది. ప్రస్తుతం ఉన్న పరిశ్రమలను ఆధునీకరణము చేసేవరకు ఈ శాఖకు ఆ గిరాకీ అనే తీర్చగల్గిన దేమీరాదు. కైదీలకు పునరావాసాన్ని కల్పించే విషయాన్ని, ప్రభుత్వంకుండి, ప్రజలకుండి అభివృద్ధి గిలేసే దృష్టిలో ఉంచి కొని, ప్రస్తుతం ఉన్న పరిశ్రమలలో విద్యుచ్ఛక్తితో నడిచే యంత్రాలను, కొత్త పరిశ్రమలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం శ్రద్ధతో ఆలోచిస్తున్నది.

కలకత్తా, జూలై 19 : తూర్పు రైల్ కల్తాలో నిన్న ఉదయం పాయుధ పోలీసు దళానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ పత్రి పిట్టలకు గురి అయి చనిపోయాడు. మామూలు యూనిఫారంలో వున్న ఈ పోలీసు నడిచి ఇంటికి వస్తూ వుండగా కొందరు దుర్మార్గులు ఈ అఘాయిత్యం చేశారు.

బ్రిటిష్ హోమ్ మంత్రి మౌడ్లింగ్ రాజీనామా

దివాళా తీసిన ఒక శిల్పితో వ్యాపార లావాదేవీలు ఉన్నట్లు వెల్లడి అయిన దరిమిలా చర్య

లండన్, జూలై 19 : దివాళాతీసిన ఒక శిల్పితో తనకు వ్యాపార సంబంధాలు ఉన్నట్లు వెల్లడి అయిన దరిమిలా బ్రిటిష్ హోమ్ మంత్రి శ్రీ రెజినాల్డ్ మవుడ్లింగ్ నిన్న తమ పదవికి రాజీనామా చేశారు.

ప్రధానమంత్రి శ్రీ ఎడ్వర్డ్‌హీత్ నిన్న పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తూ శ్రీ మవుడ్లింగ్ రాజీనామా విషయం ప్రకటించారు.

ప్రముఖ శిల్పి శ్రీ జాన్ పిల్సన్ దివాళా కేసులో తమ పేరు ప్రస్తావనకు వచ్చిన మీదట తాము తమ పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు శ్రీ మవుడ్లింగ్ ప్రధానమంత్రికి వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు. ఆ లేఖను శ్రీ హీత్ పార్లమెంటు సభ్యులకు చదివి వినిపించారు.

కామన్స్ సభ నాయకుడు శ్రీ రాబర్ట్ కార్ శ్రీ మవుడ్లింగ్ స్థానాన్ని హోమ్ మంత్రి పదవిని స్వీకరిస్తారని శ్రీ హీత్ తెల్పారు.

శ్రీ కార్ ఈ కొత్త పదవితోపాటు సభా నాయకుడుగా కూడా వ్యవహరిస్తారని ప్రధాన మంత్రి వివరించారు.

ప్రభుత్వంలో మరొక పదవిని స్వీకరించవలసిందని శ్రీ హీత్ చేసిన అభ్యర్థనను శ్రీ మవుడ్లింగ్ మన రాజీనామా లేఖలో త్రోసి పుచ్చారు.

ఆయనస్థానానికి శ్రీ మవుడ్లింగ్ త్వరలోనే తిరిగి మంత్రివర్గంలో చేరగలరన్న ఆశాభావాన్ని ప్రధానమంత్రి వ్యక్తం చేశారు.

దేశంలో వనరుల పంపిణీ సమస్య

శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 19: ఆరవ ఆర్థిక వివారణ సంఘం అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జూబ్లీ హాలులో జరిగిన సన్మాన సభలో ప్రసంగిస్తూ కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య వనరుల పంపిణీ సమస్యలాన్ని కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య వివాదాస్పదమైన విషయంగా భావించరాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఇది నాలుగు రూపాయలు ఎవరికి రావాలన్న సమస్యకాదనీ, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, వనరుల వినియోగం, పంపిణీలకు సంబంధించిన సమస్య అనీ ఆయన వివరించారు.

ఆర్థిక, ప్రణాళిక సంఘాల దృక్పథంలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృక్పథంలోనూ మార్పులు రావాలని అంటూ, గత 22 సంవత్సరాలలో ఎంతో ప్రగతి, అభివృద్ధి సాధించినప్పటికీ, దేశం ఇంకా చిక్కులను ఎదుర్కొనవలసి వస్తున్నదన్నారు. అభివృద్ధి ఫలితాలు జనసామాన్యానికి అందేట్లు చూచేందుకు ఇకపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఈ సందర్భంలో ఆయన ఆరవ ఆర్థిక వివారణ సంఘం పరిశీలనాంశాలు ఎంత విస్తృతమైనవో వివరించారు. "ఆర్థిక వివారణ సంఘం అన్ని విషయాలు కలుపు చూడాలి. ముక్తపరి వైఖరిల్ల ప్రయోజనం ఉండదు" అనిఆయన అన్నారు.

ఆంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు దేశంలో వృద్ధి చెందుతున్న ప్రాంతీయ అసమానత్వాలను ప్రస్తావించి, వీటిని ఎంత త్వరగా సరిదిద్దితే, దేశానికి అంతమంచిదని అన్నారు.

ఈ సందర్భంలో ఆర్థిక వివారణ సంఘానికి ప్రత్యేక బాధ్యతకలదని, లోపం ఎక్కడ ఉన్నదో అది గమనించాలనీ కూడా ఆయన తెల్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర పవైక్యతకు, సమగ్రతకు చిహ్నమనీ, ఈ రాష్ట్ర ప్రజలు ఆయనకు శాశ్వతంగా ఋణపడి వుంటారని శ్రీ నరసింహారావు అన్నారు.

అక్కుళ్ల బియ్యం ధర తగ్గుదల

విజయవాడ సహకార స్టోర్సులకు గూడా మిల్లర్ల సప్లయి ఏర్పాటు

విజయవాడ, జూలై 19 : అక్కుళ్ల బియ్యం ధర 116 రూ. అదాకా తగ్గినట్టు నేడిక్కడ తెలియవచ్చింది. మిల్లర్లనిబియ్యం మిల్లర్లు విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సుకు కనీసం 50 క్వింటాల్‌లవంతున అక్కుళ్ళ బియ్యం సప్లయి చేయటానికి అంగీకరించినట్లు నేటి పురియం సబ్‌కలెక్టర్ యస్‌వార్జి శ్రీ వీనుంజేపరావు పేర్కొన్నారు.

పద్దమనిషి బియ్యంధరల్లోనే పిండుల చేయబడే యీ బియ్యపుసిబ్బపద్ద రేటు కిలో 1397.5 పైసలుంటుంది. ఈ విషయంలో జిల్లాకలెక్టర్ ప్రత్యేక్షుని చేశారనితెలుస్తోంది, ఈ బియ్యం త్వరలోనే మ. సి. సి. స్టాల్స్‌లో దొరికే అవకాశాలున్నాయి. పల్నాటంలో ఈ మాసారంభంలో నిత్యావసర సిబ్బందుల ధరలు విపరీతంగా పెరిగాయి కాని యిప్పుడు అక్కుళ్ళ రేటు పడిపోయింది.

కిరసనాయిలు కూడా పాయిన నెలలో 3300 లీటర్ల దాకా అవసరమైనప్పుడు ఇప్పుడు 2600 లీటర్లు మాత్రమే సప్లయి కావటంతో కిరసనాయిల్ల సంతా కాస్త సరుకు అవసరమైనంతా విడుదలకాలేదు. కిరసనాయిలు కొన్ని మోటారు శకటాలు అధికంగా ఇంధన తైలంగా వాడటంచేత కూడా ఈ కొరత ఏర్పడిందని పేర్కొన్నారు. అయితే యీ విధంగా కిరసనాయిలు అమ్మేవారిపై దాడులు చేసి, చర్య తీసుకొనటం జరిగింది.

ఈ నెల 22 నుంచి పాక్ పత్రికలపై ఆంక్షలు రద్దు

కరాచీ ప్రకటన

కరాచీ, జూలై 19 : సింధ్ రాష్ట్రంలో భాషా వివాదం ఉధృతంగా ఉన్న కారణంగా గత మాసంలో పత్రికలపై విధించిన ఆంక్షలను జూలై 22వ రద్దు చేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

పాకిస్తాన్ విద్యామంత్రి మహిజ్ ఫిర్దౌదా మంగళవారం రాత్రి టెలివిజన్‌లో మాట్లాడుతూ పై విషయం ప్రకటించారు.

సింధ్‌రాష్ట్రంలో అల్లర్ల సందర్భంలోపత్రికలు బాధ్యతారహితంగా వ్యవహరించాయని శ్రీ ఫిర్దౌదా అన్నారు. ఈ అల్లర్లలో 18 మంది మరణించినట్లు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

సింధిని అధికార భాషచేస్తూ సింధ్‌అసెంబ్లీ ఒక బిల్లును ఆమోదించిన దరిమిలా జూలై 7 నుంచి కరాచీలో అల్లర్లు చెలరేగాయి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఈ అల్లర్లు వ్యాపించాయి.జులై 10న కరాచీ ఈ కర్ఫ్యూ విధించి పత్రికలపై ఆంక్షలు విధించారు.

రు. 75 వేలు విలువ చేసే ఆహార ధాన్యాల జప్తు

హైదరాబాద్, జూలై 19 : గుంటూరు జిల్లా రెవిన్యూ అధికారి ఆదేశంపై, అత్యవసర సమ్మతుల చట్టంక్రింద, రు. 75000 విలువచేసే, 500 క్వింటాల్సు ఆహార ధాన్యాలు ప్రభుత్వం జప్తు చేయటం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల వ్యాపార స్కంధ(డీలర్స్)లైసెన్సింగ్ ఉత్తర్వు, 1964ను తీవ్రంగా ఉల్లంఘించిన ఇరువురు నరసారావుపేట వ్యాపారస్థుల నుంచి పై ఆహార ధాన్యాలను, పౌర సరఫరా శాఖ నిఘా విభాగం వారు స్వాధీనం చేసుకొనటం జరిగింది. మంగళవారంనాడు అనంతపురం జిల్లా పర్లేపల్లి వద్ద అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోను, విజయవాడలోను జరిగిన రెండు దాడులలో, రు. 55 వేలు విలువైన 528 క్వింటాల్సు బియ్యం, ధాన్యం స్వాధీనం చేసుకొనటం జరిగిందని విజిలెన్స్ నిఘా విభాగం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. గురునాథరావు తెలియచేశారు.

గుంటూరు జిల్లా రేపల్లెలో మరొకదాడిలో, 45 వేలు విలువైన 193 క్వింటాల్సు చక్కెర ఒక డీలరుపంచి స్వాధీనం చేసుకోబడింది. ఈ కేసులో, స్టాకులు సక్రమంగా వుంచటం జరగలేదు. అనుమతి లేకుండా ఒక గిడ్డంగిలో పెద్ద మొత్తాలలో చక్కెర నిల్వ చేసి వుంచబడింది.

జంటనగరాలలో కిరాసిన్ డీలర్స్‌పై జరిగిన దాడులలో, బ్లాక్ వ్యాపారం చేసినందుకు ఒకటోకు పర్మిట్టును, అయిదుగురు చిల్లర వ్యాపారస్థులను అరెస్టు చేశారు. కిరోసిన్ కంట్రోలు ఉత్తరువు క్రింద వీరు అనేకం ఉల్లంఘనలు కూడా జరిపారు.

సిమ్లా ఒప్పందాన్ని ధ్రువీకరించాలి

రాష్ట్రపతికి ఢిల్లీ జిల్లా కాంగ్రెసు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 19 : ఢిల్లీ జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రతినిధి వర్గం నేడు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకుని సిమ్లా ఒప్పందాన్ని ధ్రువీకరించ వలసిందిగా విజ్ఞప్తి చేసింది.

ఈ చారిత్రాత్మకమైన ఒప్పందాన్ని దేశ ప్రజలు యావన్మందీ ఆమోదించారని కొంత మంది మాత్రం తమ స్వప్రయోజనాల కోసం దాన్ని వ్యతిరేకిస్తున్నారని ప్రతినిధి వర్గ సభ్యులు చెప్పారు. ఈ ప్రతినిధి వర్గానికి డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ రామ్‌బరన్ అగర్వాల్ నాయకత్వం వహించారు

సిమ్లా ఒప్పందం అమలులోకి రావడానికి ఉభయ దేశాలు ధ్రువీకరించవలసి వున్నది. ధ్రువీకరణ పత్రాలు పరస్పరం అందజేయబడిన తేదీ నుంచి మాత్రమే అది అమలులోకి వస్తుంది.

భారత్ ధ్రువీకరణ మరి కొద్ది రోజులలో జరుగవచ్చును. విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అధ్యక్షతన సర్వకక్షల సమావేశం తిరిగి రాగానే సిమ్లా ఒప్పందాన్ని భారత్ ధ్రువీకరిస్తుందని వెల్లడిస్తారు.

పాక్ జాతీయ శాసన సభ అయిదు రోజుల పాటు చర్చించిన తర్వాత సిమ్లా ఒప్పందాన్ని ధ్రువీకరించింది.

భారత రాజ్యాంగం ప్రకారం అంతర్జాతీయ ఒప్పందాలన్నీ రాష్ట్రపతి సంతకం చేస్తే ధ్రువీకరించినట్లే అవుతుంది. అంతే కాని ఇందు కోసం పార్లమెంటు సమ్మతికి సర్వసమయం లేదు.

తమిళనాడు శాసనసభ

మద్రాసు, జూలై 19 : తమిళనాడు శాసన సభ ఆగస్టు 9 నుంచి సమావేశం కానుందని సభ్యులకు నేడు ప్రకటించారు. ఈ సమావేశాలు వాడీవేడిగా జరుగగలవని తెలుస్తున్నది.

తంజావూరు, జూలై 19 : తంజావూరు జిల్లాలో పండించే పొగాకు, సమీపదేశానికి పనియోగంలో ప్రవేశ్య చెందింది. అయితే దాని పండించడానికి ఖర్చు హెక్టార్ (ఎస్టేర్ నకాలు) కు రు. 2900 కావడంతో రైతులకు అది గిట్టుబాటు కాని పంటగా ఏలిక ఆనలోకి వచ్చింది.

ఈమె గయ్యాళితనం ఎన్ని అనర్థాలకు దారితీసిందో చూడండి!

దర్శకత్వం: వై. సుధీర్ చౌదరి నిర్మాత: వై. సుధీర్ చౌదరి

మేనకోడలు

దంతవైద్యులు అంటున్నారు

నియమానుసారం రోజూ పళ్ళు ఇరుళ్లు తోముకుంటే, ఇరుళ్ల బాధలను దంతక్షయాన్నీ అరికట్టుతుంది.

ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును సక్రమంగా రోజూ వాడుచుండే ఒక వ్యక్తి అయాచితంగా అంటున్నాడు.

"నా స్వాధీనముగా తయారు చేయబడిన మా ఫోర్‌హెన్స్ పేస్టును అందు దాటుటోపికి తెచ్చి నందుకు మీకు కృతజ్ఞతలు. దీనిని నేను 5 సంవత్సరములకు పైగా వాడుచున్నాను. ఇది వాక్యంత ప్రీతిపాత్రమైనదగుటచే, బొంబాయి పట్టణ సుందరి నా కొడ్డి మంది మిత్రులు కూడ ఫోర్‌హెన్స్‌ను వాడనారంభించారు."

(సంతకం/-) ఎమ్.ఎ. అనంతరామన్, బొంబాయి

(బ్రాంచ్ సేనర్స్ అండ్ కం. లి., వారి ఏ ఆఫీసులో, పై నా ఈ ప్రకటనా పత్రాలను చూడవచ్చును)

సక్రమ దంత సంరక్షణ కొరకు, ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హెన్స్ డబుల్-ఎక్స్ టూత్‌బ్రష్‌ను, రాత్రి, పుదటను, ఉపయోగించండి.... నియమానుసారంగా మీ దంత వైద్యుని వద్దకు వెళ్లండి!

ఫోర్‌హెన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

1041F-182 Tel.

విజయవాడ-నవరంగ్(A.C.) వైజాగ్-రామకృష్ణా సంతూర్-రంగ మహల్ కైల్లూరు-విజయమహల్ రాజమండ్రి-వీరభద్ర

నేడే ఉదయం ఆటతో ప్రారంభం!

హైరాబాను మనోజ్ కుమార్ మన్‌మోహన్ హీరాలాల్-బిందూ

వర్మ ఫిలింస్ సమర్పించు

బలిదాన్

నవరంగ్ మూవీస్ ఖుడేద్ రమణ్ మూవీస్

ఈస్ట్‌మన్ కలర్ ReKha

సంగీతం శంకర్-జైకిషన్ * దర్శకుడు రవిటాండన్

పూర్ణిమ పిక్చర్స్

శ్రీకృష్ణాంజనేయ యుద్ధం

దర్శకత్వం: సి. యస్. రావు B.A (Hons) నిర్మాత: డి. యస్. రాజు

వ, వారం



THARAKARAMA

ఆంధ్రతారాగణము • సి.డి.బి.బి.ఎల్. హైదరాబాద్ మైసూరు నవయుగ పిక్చర్ సౌజన్యంతో

రేపు రాత్రి (21-7-72) గం. 9-15 లకు "శ్రీ కృష్ణాంజనేయ యుద్ధం" సంక్షిప్త శబ్దచిత్రం రేడియోలో ప్రసారము చెయ్యబడును.

విజయవంతముగా 2 వ వార

గంటల పంచాంగం

శ్రీ నరివాహనాబ్ద సం. ఆషాఢ శు. పంచమి 1972వ సం. జులై 20 గురువారం తిథి: శు. పంచమి: 24.00, వారం: బు. 8.01, నక్షత్రం: ఉ 7.41 మరుసటి 9.02 వరకు.

1972వ సం. జులై 21 శుక్రవారం నక్షత్ర: శు. షష్ఠి: ఉ. 7.02, ఆషాఢ: 24.00, నక్షత్రం: ఉ. 6.18 మరుసటి 10.05 వరకు.

శవలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒడలేయని యీవరించిన
నడవర యత్రియము తన మనంబులుగల
నొడలుంకు నవి సేయుటనికి
వినయాలయము పరమ ధర్మసభలకెల్లన్
(సుభాషితము)

శ్రీ పరీధావినామ సం. ఆషాఢ శు. దశమి
గురువారం

మధ్యప్రాచ్యంలో కొత్త విశేషం

—:o:—

మధ్యప్రాచ్యంలో కొత్త విశేషం సంభవించింది. ఈజిప్టు అధ్యక్షుడు తమదేశంలో ఉన్న సోవియెట్ మిలిటరీ నిపుణులను, సలహాదార్లను వెళ్లిపొమ్మన్నారు. ఇంతవరకు వారు చేస్తున్న పనులను అన్నింటినీ ఇప్పుడు ఈజిప్టు సైన్యంలోనివారే చేస్తారని ఆయన ప్రకటించారు. ఆయన ఈ ప్రకటన మూలంగా...1967 జూన్ తర్వాత రష్యావారు ఈజిప్టువారికి సప్లయిచేసిన పరికరాలు, వారు కట్టిన మిలటరీ నిర్మాణాలు అన్నీ గూడా ఈజిప్టువి అస్తులే అయిపోతాయని ఈజిప్టు అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈజిప్టు అధ్యక్షుని ఈ చర్య యొక్క తాత్పర్యం ఏమిటన్న ప్రశ్నవస్తే, అందుకు ప్రధానంగా ఒక సమాధానం కన్పిస్తున్నది. విరుద్ధ ప్రయోజనాలతో ఒక రెండురాజ్యాలు గాని, లేక అంతకు మించిన రాజ్యాలు గాని ఏదో ఏర్పాట్లు చేసుకుంటే, వాని యొక్కఫలితంఇట్లాగే ఉంటుంది. ఇటువంటి పరిస్థితిని మధ్యప్రాచ్యంలో బ్రిటిష్‌వారు, అమెరికావారు అనుభవించారు. ఇప్పుడు రష్యాకు గూడా ఆ అనుభవం సంభవించింది.

ఇప్పుడు ఈ పనిచేయడం వలన ఈజిప్టుకు ఏమన్నా ప్రయోజనం ఉన్నదా అంటే, ఆ విషయాన్ని వారు ఆలోచించుకోవాలి. కాని ఇప్పుడుగనుక రష్యా తన స్వప్రయోజనాన్ని గురించి నిక్షేపంగా ఆలోచించుకొని, మధ్యప్రాచ్యంలో ప్రతిష్ఠంభనను నిలపడం వలన లాభం లేదని, అచ్చట ఇజ్రేల్‌తో అరబ్ రాజ్యాలు ముఖాముఖి మంతనాలు జరపడంవలన ప్రయోజనం ఉంటుందని, ఆ ప్రయోజనం మధ్యప్రాచ్యంలో సుస్థితికేగాక, ప్రపంచంలో ఉద్రేకాల తగ్గుదలకు దారితీయగలదని గ్రహించి వ్యవహరించగలిగితే, అప్పుడు ఈ వ్యవహారం ఒక పద్ధతిలోనికి వస్తుంది.

మధ్యప్రాచ్యంపై 1967 నవంబరు తీర్మానాన్ని ఎవరి ఇష్టంవచ్చినట్లు వారు వ్యాఖ్యానించుకుంటూ పోయి, అక్కడ ఒక పద్ధతి అంటూ ఏర్పడనుండా చేసినందువల్ల అక్కడ ప్రతిష్ఠంభన ఏర్పడి ఊరుకుంది. అక్రమిత అరబ్ ప్రాంతాలనుంచి ఇజ్రేల్ సైన్యాలు తొలగడం ఎంత ముఖ్యమో, ఇజ్రేల్ సరిహద్దులు నిశ్చయమై, వానికి ఒక స్థిర త్వము, ఆ సరిహద్దులు తిరిగి ఉల్లంఘించ బడకుండ చూడవలసి వుండటం గూడా ఆ తీర్మానం ప్రకారం అంతే ముఖ్యం.

ఆ తీర్మానాన్ని గురించి ఈ విధంగా ఆలోచించినవాళ్లే లేరుగదా పోయినందువల్ల సుధ్యప్రాచ్యంలో ఇటువంటి పరిణామాలు, కొత్త సంగతులు సంభవం అవుతున్నాయి.

ఈ వ్యవహారంలో ఈజిప్టు అధ్యక్షునికి రష్యాపట్ల ఆగ్రహం కలగడానికి కారణం ఏమో ఆయన వివరించలేదు. కాని లభిజ్ఞులు చెబుతున్నదాన్నిబట్టి రష్యావారిని ఈజిప్టు ఇంకా కొత్త కొత్త అధునాతనమైన ఆయుధాలు ఇమ్మన్నారని, వారు తిరస్కరించారని, అందువల్ల ఈజిప్టు అధ్యక్షుడు ఈపని చేశారని తెలుస్తున్నది. ఇది ఇట్లాగే జరిగి ఉన్నట్లయితే, దీనిని గురించి ఏమిలనాలో అర్థం కాకుండాఉంది. ఇప్పుడు ఈ పరిస్థితి ఏర్పడినందుకు కొన్నిరాజ్యాలు సంతోషించవచ్చు. కాని ఈ వ్యవహారంలో రష్యా కొంత ఇంగితంతో వ్యవహరించిందనే చెప్పవలసి ఉంది. ఆ ఇంగితమే ప్రపంచంలోని ఇతర అధికారధూర్వహ రాజ్యాలలో కూడా ఉదయించి, ఇప్పుడు ఏర్పడిన పరిస్థితిని నిభాయించి, మధ్యప్రాచ్యంలో శాంతి సాధనకు, నిజమైన శాంతి సాధనకు అనుకూలమైన మార్గాలను, ఏకైక స్వప్రయోజనం దృష్ట్యా గాక, ఆ మధ్యప్రాచ్యం అంతటి ప్రయోజనం దృష్ట్యా సాధించడానికి ప్రయత్నం చేయగలరని ఆశించవలసి ఉన్నది.

"వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక సదుపాయాల కల్పన అవసరం"

బ్రహ్మానందరెడ్డి సత్కార సభలో ముఖ్యమంత్రి సి. వి. విజ్ఞప్తి: రాష్ట్రానికి శ్రీ కాసు చేసిన సేవలకు ఘనమైన జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 19 : "ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈ రాష్ట్ర జీవితంలో వెనుకనుండి ఉన్న శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిని ఆర్థిక వివారణ సంఘం అధ్యక్షునిగా నియమించినందుకు వారి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో వాటాగల అందమైన చాలా వెనుకబడిన రాష్ట్రాలలో ఒకటి కనుక, ఈ వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడం అవసరం అని నేను మనవి చేస్తున్నాను" అని ముఖ్యమంత్రి శ్రీ సి. వి. నరసింహారావు విన్న పాయంత్రం బ్రహ్మానందరెడ్డి అభినందన సభలో విన్నవించారు.

ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు ఇంకా ఇలా చెప్పారు :

"అతి ముఖ్యమయిన జాతీయ హోదాగల వ్యవస్థలో మా నాయకులు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నియమింపబడిన సందర్భంలో మన ఆనందాతిరేకాన్ని వెల్లడించేందుకు ఏర్పాటయిన సభలో వారి సమక్షంలో వారిని గురించి చెప్పడానికి మాటలు చాలడంలేదు.

పూర్వ జన్మ సుకృతమో, అదృష్టమో, యోగమో బక్కొక్క వ్యక్తి ఒక రాష్ట్రంతో సంపూర్ణమయిన తాదాత్మ్యాన్ని పొందుతారు. వారు ఏ హోదాలో ఏ పదవిలో ఉన్నా తాదాత్మ్యాన్ని పొంది పోతారు. పదవులకు ఈ తాదాత్మ్యముతో సంబంధంలేదు. ఒకరాష్ట్రంలోగాని, దేశంలోగాని మారుతున్న పరిస్థితిలో అనేక సంక్షోభాలు దేశానికి వస్తున్నప్పుడు తట్టుకో గలిగి వుండాలి. సంక్షోభం తేలేప్పుడు సుఖంగా వరవుల కొందరు అలంకరించగలరు. కాని సంక్షోభం వచ్చినప్పుడు కల్లోలాలు వచ్చినప్పుడు జాతి, రాష్ట్రం దానితో పూర్తిగా కలిసి పోయే మనైక్యమయ్యే, ఒక ధ్యేయం కొరకు పదవులతో అభిమానంతో కరుణతో మాట్లాడడంతో వారు కొంత మనో నిబ్బరం తప్పింది.

"నన్ను గురించి చెప్పిన ప్రసంగీకులు వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి గారికి ప్రతిపక్ష నాయకులకు ఢిల్లీ శాసన సభల అధ్యక్షులకు, వారు తెలిపిన అభినందనలకు నా హృదయ పూర్వక మయిన కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అధ్యక్షుడో, దురదృష్టమో ఈ రాష్ట్రరాజకీయాలలో మంత్రిగా, ముఖ్య మంత్రిగా వుండే అవకాశం లభించింది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, సవాళ్లు వచ్చినా, వాకు సహకారాన్ని ఇచ్చిన సహచరులకు, పెద్దలకు, ప్రజలకు నేను కృతజ్ఞుణ్ణి. వారిని ఎన్నిదూరా మరువలేను. వారు, వీరు అనకుండా ఏ మాట చెబితే ఆ మాట వినే పరిస్థితిలో అదరణ అభిమానంతో నడవగల శక్తి నాకు యిచ్చినందుకు ప్రజలకు నమస్కారాలు. మన సభలో అనేక పద్యాలు వ్రాయబడినప్పటికీ, మనం చేసుకొని మా పార్టీ సభ్యులుగానే వ్యవహరించాలి. అందులో ఎవరైనా నొప్పించినట్లయితే క్షమించమని వారిని వేడుకొంటున్నాను. జీవితంలో ఒక ఆశయం కొరకు నేను ఉపయోగ పడ్డానని నాకు తృప్తి వుంటుంది. ముఖ్యమంత్రిగారు కష్టమో, నిష్ఠూరమో నాతో కావురం చేశారు. కనుక, ఏ లక్ష్యం నికయితే పెద్దలు పాటు పడినారో, ఆ మహత్తర లక్ష్య సిద్ధనకు స్ఫూరయాలలో కల్మషం లేకుండా సమైక్యమయిన, సౌష్ఠవమయిన ప్రతిష్ఠాకరమైన పేరు ప్రఖ్యాతులు తెచ్చినట్లయితే నా కంటే సంతోషపడే వారు మరి ఎవరూ వుండరు (హర్ష ధ్వనాలు) ఆర్థిక వివారణ సంఘం ఒక విధంగా న్యాయ నిర్ణయక సంఘం నేను ఈ విషయమై ఏమీ చెప్పడం సంచితి కాదు. న్యాయమూ కాదు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు మన దృష్టి మారాలి. 22 ఏండ్ల ప్రణాళికలు అమలు చేసి, చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించి కూడా జాతిజీవితం చూస్తే అందులో వున్న కొన్ని ఒడుదుడుకులు అవాంఛనీయ పరిస్థితులు ఇబ్బందులు ఎదురు అయినవి. ఇట్టి పరిస్థితులలో కటాకటిగా గాక రాష్ట్రం, దేశం, కేంద్రం, జాతి అంతా కూడా అనేక మంది ప్రజల స్థితిని మెరుగుపరచడం ఎట్లు అని చూసుకోవాలి. మన ఆర్థికస్థితి మనలు పెంచుకోవాలి నాలుగు రూపాయలు గాని వచ్చినంతమాత్రాన పెద్ద ఒరిగేది లేదు. అయినా వున్నది న్యాయంగా పంపిణీ చేసుకోవాలి. ప్రణాళిక సంఘం సభ్యులుకూడా మా సంఘంలో సభ్యులుగా వుండడం చాలా బాగుంది.

"ఇప్పుడు మనం మారిన పరిస్థితులదృష్ట్యా కొత్త దృక్పథాన్ని అలవరచుకోవాలి. ఇది వరకు చేసినది తప్పు కాదు. దేశం ముందుకు పోయేటప్పుడు వెనుక చూసుకొని ముందు అడుగు వేయాలి. 5 వ ప్రణాళికలో ఏలాగ నంతగా ముందు వెనుకలు, ప్రాధాన్యతలు, మంచి చెడులు, బాగా చూసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం బలంగా వున్నప్పుడు మనం తగ్గి వుండడం, తర్వాత పైకి లేవడం మంచిది కాదు. అది హెచ్చుబాటు అవుతుంది. మన దేశ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసి సత్ఫలితాలను అందజేస్తున్న విశ్వాసం పై అడుగు వేయాలి. కేంద్ర ప్రభుత్వ శాఖలలో ఖర్చు కూడా చూడాలి. శ్రీ సి. వి. కె. రావు

వేలం ప్రకటన

ఎం. జవంత్‌రాజ్ పికాగ్, నెం.496, బజారు వీధి, వాగాలాపురం పోస్టు, సత్యవేడుతాలూకా, చిత్తూరు జిల్లా, లైసెన్సు నెం. 7 పరిధిలో కుదువుపుంచిన నగలు వాయిదాపు లున్నవి టికిన్ని వామయిలిసుకోవాని కుదువనగలను 29.7.72 తేదిన వాగాలాపురం బజారువీధినెం.496లోగల వద్ద ఉదయం 10 గంటలకు బహిరంగవేలం వేయబడును. **పిటకల శ్రీరాములు శెట్టి,**

ప్రభుత్వము అనుమతించిన వేలందారు
12—6—144, బజారువీధి, చిత్తూరు.

వేలం ప్రకటన

ఎం.పుళి రాజ్ పికాగ్, బజారు వీధి, వాగాలాపురం పోస్టు, సత్యవేడు తా., చిత్తూరుజిల్లా లైసెన్సు నెం. 9 SVD పరిధిలో కుదువుపుంచిన నగలు వాయిదా పోయినవి టికిన్ని వామయిలిసుకోవాని కుదువనగలను వాగాలాపురం బజారు వీధి ఎం. ఆగ్రాల జియిన్ మిల్లెస్టైల్ 28.7.72తేదిన ఉదయం 10గంటలకు బహిరంగ యేలం వేయబడును. **పిటకల శ్రీరాములు శెట్టి**

ప్రభుత్వము అనుమతించిన యేలందారు
నెం.12—6—144, బజారువీధి, చిత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, సాంకేతిక విద్యాశాఖ

1972-73 సంవత్సరానికి విశాఖపట్నము నందలి గవర్నమెంటు పాలిటెక్నిక్‌లో గల కాండ్విచ్ కోర్సులో ప్రవేశము

నోటిఫికేషన్

విశాఖపట్నమునందలి గవర్నమెంటు పాలిటెక్నిక్‌లో గల మెకానికల్ ఇంజనీరింగ్ యందలి కాండ్విచ్ కోర్సులో ప్రవేశము పొందుటకై నిర్ణీత దరఖాస్తు ఫారములలో ఆంధ్రప్రాంతములోని అభ్యర్థులనుండి (కమ్మం జిల్లాలోని భద్రాచలం ప్రాంతము మరియు నల్లొండ జిల్లాలోని మునగాల ప్రాంతములో నివే) దరఖాస్తులు కోరబడుచున్నవి. వీరికి యీ క్రింద వివరించిన అర్హతలు వుండవలెను. వీరి దరఖాస్తులు విశాఖపట్నం గవర్నమెంటు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌కు తేది 25—7—1972న కాక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను.

II. ఈ కోర్సు కాలపరిమితి 4 యేండ్లు. ఇందులో ఒక యేడాది కాలము విశాఖపట్నము నందలి గవర్నమెంటు పాలిటెక్నిక్ నందు ఇన్‌స్టిట్యూషనల్ శిక్షణ యివ్వబడును. అటుపైన విశాఖపట్నము నందలి హిందూస్థాన్ షిప్‌యార్డు నందు 3 యేండ్ల కాలము కాండ్విచ్ ఇండస్ట్రియల్ అప్రెంటిస్‌షిప్ చేయవలెను.

III. ప్రవేశమునకు అర్హతలు:

(ఎ) ఈ కోర్సునందు ప్రవేశమునకు కావలసిన కనిష్ఠార్హత ఎస్.ఎస్.ఎల్.సి. (ఎస్.ఎస్.సి. (ఇంటర్‌మీడియట్ స్కీమ్) ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ క్రింద (కొత్త X క్లాస్ పబ్లిక్ పరీక్ష) యందు ఉత్తీర్ణత. వీరు స్కీ ఆఫ్ మెకానికల్ కోర్సును కంపోజిట్ స్కీమ్‌లో లేక (పెట్రోలాజికల్ కోర్సును ఇంజనీరింగును గైవర్క్స్ మెడ్ కోర్సుల స్కీము క్రింద యున్నుకొని యూనివర్శిటీ కోర్సులను చదువుటకు వీలుగాను లేక పబ్లిక్ సర్వీస్ నందు ప్రవేశించుటకు వీలుగాను ఉత్తీర్ణులై యుండవలెను.

లేక

(బి) పై పరీక్షలకు సమానముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గుర్తించిన మరి యేదైన ఒక పరీక్ష యందు ఉత్తీర్ణులై యుండవలెను.

IV. అభింపగల మొత్తము సీట్లలో మూడవ వంతు తెలంగాణా డివిజన్ గల అభ్యర్థుల కొరకై కేటాయింపబడినవి.

V. అభ్యర్థు లందరు తమకు తెలియజేయబడిన తేదీన విశాఖపట్నమున నందలి గవర్నమెంటు పాలిటెక్నిక్‌నందు తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరుకావలసి యుండును.

VI. ఇందుకు సంబంధించిన దరఖాస్తు ఫారములను ప్రిన్సిపాల్ గవర్నమెంటు పాలిటెక్నిక్, విశాఖపట్నం వారినుండి పొందవచ్చును. ఒక్కొక్క దరఖాస్తు ఫారము ఖరీదు రు. 1/— ఈ సొమ్మును లెక్కముగా విశాఖపట్నము నందలి గవర్నమెంటు పాలిటెక్నిక్ నందు చెల్లించ వచ్చును. లేదా ప్రిన్సిపాల్, గవర్నమెంటు పాలిటెక్నిక్, విశాఖపట్నం వారికి చెల్లించబడుచున్న క్రాస్డ్ యిండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా కూడా చెల్లించవచ్చును. ఫారముల ఖరీదు క్రింద మనియార్డరు గాని మరియు పోస్టు స్టాంపులుగాని అంగీకరింపబడవు. దరఖాస్తు ఫారమునకై పంపబడు ప్రతి అభ్యర్థి నలో ఒక స్వంత అడ్రసు గల 23 సెం.మీ. × 10 సెం.మీ. గల కవరును జతపర్చవలెను. అందుపై 0—75 పైసలు విలువగల స్టాంపు మరియు అయిదుపైసల విలువగల పోస్టేజీ స్టాంపు అంటించవలెను. పోస్టల్ అధికారులు జారీచేసిన రు. 1/— విలువగల క్రాస్డ్ ఇండియన్ పోస్టలు ఆర్డరు కూడా యీ కవరుతో పంపవలెను ఈ క్రాస్డ్ ఇండియన్ పోస్టలు ఆర్డరు తేది 10—7—1972 కి ముందుగా పొంది యుండరాదు.

VII. ఇంకా వివరములు యేవైనా కావలసియున్న యెడల వానిని ప్రిన్సిపాల్ గవర్నమెంటు పాలిటెక్నిక్, విశాఖపట్నం వారినుండి పొందవలెను. సక్రమముగా భర్తీచేసిన దరఖాస్తులు తేది 25—7—1972 కన్న అంతకుముందుగా ప్రిన్సిపాల్, గవర్నమెంటు పాలిటెక్నిక్, విశాఖపట్నం వారికి చేరునట్లు పంపవలెను.

డైరెక్టరు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్,
ఆంధ్రప్రదేశ్ : : హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు (రహదార్లు మరియు భవనములు) శాఖ

టెండరు నోటీసు నెం 7/72 73

కలుపబడిన టెండర్లు "లంప్‌సమ్" కంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదార్లు—భవనముల శాఖ—జాతీయ రహదారి సర్కిలు, మాచరం టెండింగు ఇంజనీరు వారిచే ఈ దిగువ నుదహరించిన పనులకు వాటి కెదురుగా నూహించిన ప్రకారము రిజిస్టరైన కంట్రాక్టర్లనుండి 16—8—72 మధ్యాహ్నము 3 గం. నెల్లూరులోని వారి ఆఫీసువద్ద తీసుకొనబడును.

టెండరు షెడ్యూలు కొరకు వారు గాము సీలు పనులకు సరియగు తరగతిలో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజాపనుల శాఖలో రిజిస్టరైనట్లు దాఖలా చూపవలెను. కంపెనీ కంట్రాక్టర్లు, వారి సాంకేతిక ఘనతను ఈ దిగువ పనులలో అనుభవమును రుజువరచుచూ, మాచరం టెండింగు ఇంజనీరు వారికి దాఖలా చూపవలెను.

క్రమ నెంబరు	పని పేరు	పనికి సంబంధించిన జిల్లా లేదా రహదారి ఇంజనీరు స్థానాలు	టెండరు షెడ్యూలు వెల	సమర్పించుట కొరకు కనీస సొమ్ము	పనిని పూర్తిచేయు కాలము	టెండరు అర్హత కల్గించు పనులు
1	మద్రాసు—కలకత్తా జాతీయ రహదారి నెం. 5 మైలు 114/0 నుండి 118/0 కి.మీ. 183.553 నుండి 189.958 వరకు) వెడల్పు చేయుట, మరియు బలపరచుట. బలపరచుట మాత్రమే. (హాట్‌మిక్సు పద్ధతి (మొదట పిలుపు)	జిల్లా	రు. 51—50	రు. 14,500	12 నెలలు	1, 2 పనులు
2.	మద్రాసు—కలకత్తా జాతీయ రహదారి నెం. 5 (మైలు 215/0 నుండి 224/0 వరకు (కి.మీ. 348 నుండి 362 వరకు)వెడల్పుచేయుట, మరియు బలపరచుట. కొరవ పని. హాట్ మిక్సు పద్ధతి. (మొదటి పిలుపు)	ఒంగోలు	51—50	60,000	12 నెలలు	1వ పనిగా
3.	మద్రాసు—కలకత్తా జాతీయ రహదారి నెం. 5 మైలు 205.8 వద్ద మైనపురు బ్రిడ్జి పునర్నిర్మాణము(మొదట పిలుపు)	ఒంగోలు	51—50	1,600	12 నెలలు	2, 3 పనులు
4.	మద్రాసు—కలకత్తా జాతీయ రహదారి నెం. 5 మైలు 136/4 వద్ద గంధవలెన పునర్నిర్మాణము(మొదటిపిలుపు)	నెల్లూరు	51—50	5,100	12 నెలలు	2, 3 పనులు

టెండరు షెడ్యూలు కొరకు ధరఖాస్తులు 5—8—72 సాయంత్రం 5 గంటల లోగా మాచరం టెండింగు ఇంజనీరు జాతీయ రహదారి సర్కిలు, (రహదార్లు—భవనములు) నెల్లూరు వారికి చేరవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు నాళ్ళ వ శాఖములో సూచించిన విధముగా ఆయా పనులకు సంబంధించిన 3వ కాలములో మూసిలిచిన ఎక్జిక్యూటివ్ ఇంజనీరు వారి దాఖలా III Other remittances పద్దునకు జమచేసిన చలాను మాత్రము ఆతేటలు వలెను.

టెండరు షెడ్యూలు ఖరీదు ఏ విధ్యుక్తంలోనూ వాపసు ఇవ్వబడదు.

టెండరు షెడ్యూలు పై మీదహరించిన మాచరం టెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో 6—8—72 నుండి 14—8—72 వరకు కార్యాలయము పనివేళలు కాలములో పంపవలెను.

పోస్టు ద్వారా షెడ్యూలు పంపబడదు.

మాచరం టెండింగు ఇంజనీరు
జాతీయ రహదారి సర్కిలు, నెల్లూరు.

పారిశ్రామిక శాంతి సాధనకు రాజకీయ నాయకుల సహకారం

పార్లమెంటు సలహా సంఘంలో ప్రసంగిస్తూ కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

బెంగుళూరు, జులై 19 : దేశంలో పారిశ్రామిక శాంతిని స్థాపించే కృషితో సహకరించవలసిందిగా రాజకీయ నాయకులకు తదితర నాయకులకు కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న విజ్ఞప్తి చేశారు.

ప్రణాళికా శాఖకు సంబంధించిన పార్లమెంటు సలహా సంప్రదింపుల సంఘం సమావేశంలో కేంద్రమంత్రి ప్రసంగిస్తూ ఐదవ ప్రణాళికలో నిర్దేశించిన కనీస అవసరాలను గమనిస్తే అభివృద్ధి కార్యక్రమాల విషయంలో మన దృక్పథం మారినట్లు గోచరిస్తుందని అన్నారు.

అయిదవ ప్రణాళికలో విల్లేఖించినవేదరికం తొలగింపు పథకాలు అమలు జరగటానికి క్రమశిక్షణ, కష్టపడి పనిచేయటం పారిశ్రామిక శాంతి చాలా అవసరమని మంత్రి అన్నారు.

అయిదవ ప్రణాళిక దృక్పథ పత్రంపై సభ్యులు హర్షం వెలిబుచ్చారు. ధరల విధానాన్ని కూడ అభివృద్ధికి కృషి వ్యూహంలో భాగంగా చేర్చాలని కొందరుసభ్యులుసూచించారు. వెనుకబడిన ప్రాంతాలఅభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న ప్రాధాన్యతకు సభ్యులు తమ సంతోషం తెలియజేస్తూ, అయిదవ ప్రణాళికాకాలంలో గూడ యిదేవిధమైన ప్రాధాన్యతను కొనసాగించాలని కోరారు.

వెనుకబడిన జిల్లాల అభివృద్ధి సంస్థను నెలకొల్పాలని ఒక సభ్యుడు సూచించారు.

శాస్త్రీయ సాంకేతిక అంశాలపై ప్రత్యేక దృక్పథ పత్రాన్ని యీ సంవత్సరం సెప్టెంబరునెలకు ప్రణాళికాసంఘం ప్రచురించగలదని సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

శాస్త్రవేత్తలకు ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు గురించి కేంద్రమంత్రివర్గం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ

బందరులో తిరిగి పని ప్రారంభం

బందరు, జూలై 19 : కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక అభివృద్ధి శాఖవారు నందిన కంట్రోల్ కబ్జాలో డి. ఎం. స్వామి స్థాపిత ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ నిర్వహణ బాధ్యతను స్వీకరించారు. నిన్న ఉదయం 9—45 గంటలకు కంపెనీని తిరిగి ప్రారంభించారు. కంపెనీ వ్యవస్థాపకులు శ్రీ ఎ. రామమూర్తి, కాంస్య విగ్రహానికి పూలమాల వేశారు.

కంపెనీలోగడయాజమాన్యంవారు 1971 నవంబరు 19వ తేదీన మూసివేశారు. తిరిగి దానిని కేంద్రం వారు మొన్న ప్రారంభించారు. (స్వ. వి)

పంచాయితీ పరిషత్‌ల ఆర్థిక స్థితి మెరుగుకై భూములపై అదనపులెవీ సూచన

విజయవాడ, జూలై 19 : పంచాయితీ పరిషత్‌ల ఆర్థికస్థితిని మెరుగు చేసేటందుకు అదనపు వనరులను సూచిస్తూ పలువురు పంచాయితీ పరిషత్‌ల ప్రతినిధులు మాగాణిపై ఎకరాకు 10 రూపాయలవంతున సెట్టు భూములపై ఎకరానికి రు 5లు అదనపు లెవీ' విధించి ఆ విధంగా వచ్చిన అదనపు మొత్తాన్ని పంచాయితీ వ్యవస్థలకు అప్పగించాలని సూచించినట్లు పంచాయితీరాజ్యపై పరిశీలన చేస్తున్న అత్యున్నతస్థాయి సంఘం అధ్యక్షులు శ్రీ నరసింహం నిన్న సాయంకాలం వెల్లడి చేశారు.

ఇతర పెట్టుబడులతోపాటు విధింపబడే యీ అదనపు మంకంవల్ల పాలీచా 20 కోట్ల రూపాయలు రాగలదని అంచనా.

శ్రీ సి. నరసింహం అధ్యక్షత 9గురు సభ్యులతో పంచాయితీరాజ్యపునర్వ్యవస్థీకరణకై సాక్ష్య సేకరణ నిమిత్తం నియమింపబడిన యీ కమిటీ యింతవరకు నాలుగు జిల్లాలలో పర్యటన ముగించుకొని విజయవాడలో మొన్న నిన్న వుండి పంచాయితీ వ్యవస్థ ప్రతినిధులనుంచి, అన్నిరకాల అధికార ప్రతినిధుల నుంచి, అనధికార ప్రముఖుల నుంచి సాక్ష్యాలు సేకరించింది.

ఈ కమిటీ సభ్యులు 7గురు విజయవాడ వచ్చారు.

పంచాయత్ పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన అన్ని విషయాలపైన క్షుణ్ణంగా చర్చించి వివరాలు సేకరిస్తున్నామని సెప్టెంబర్ నెలాఖరులోగా తమ నివేదిక పూర్తి కాగలదు అని కమిటీ వాయకులు ప్రకటించారు.

గ్రామ పంచాయితీలు, సమితులు, పరిషత్‌లు అనే మూడు పరిపాలనా యంత్రాంగం పర్యవసరాలు, ఎన్నికలు నిర్వహించవలసిన తీరుతెన్నులు, వెనుకబడిన తరగతులకు, స్త్రీలకు సంక్షేమం నికి చేయవలసిన అదనపు సౌకర్యాలు మున్నగు అన్ని అంశాలపై చర్చించటం జరిగింది. మారుతున్న సామాజిక వ్యవస్థలో వెనుకబడిన షెడ్యూల్డు తరగతుల సంక్షేమం దృష్ట్యా పంచాయితీ వ్యవస్థలో చేయదగు మార్పులపై జారీచేయబడిన ప్రశ్నావళికి సమాధానాలు గీరు సేకరిస్తున్నారు.

గ్రామాలలో 82 శాతం జనాభా వుంటున్నది. ఈ ఎక్కువ జనాభా సంక్షేమదృష్ట్యా పైన సూచించిన అదనపు 'లెవీ'కి వ్యవయ ప్రజాభీకం అంగీకరించాలనే ఆకాంక్షను సాక్ష్యాలు వ్యక్తంచేశారు అని శ్రీ నరసింహం అన్నారు.

జిల్లా అభివృద్ధి విషయంలో పథకాలను తయారుచేయటాన్ని వికేంద్రీకృతమైన పద్ధతిలో చేయాలని, జిల్లాపరిషత్ అధ్యక్షుడు యీ జిల్లా అభివృద్ధి పథకాలు చేపట్టవలసి కేటాయింపుగా రూపొందింపబడాలని అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు కాని జిల్లాపరిషత్ కార్యదర్శి హోదా పెంచి ఐ.ఏ.ఎస్. హోదాగల అధికారిని చేయాలన్న అంశంపై విభిన్న అభిప్రాయాలు వచ్చాయని శ్రీ నరసింహం చెప్పారు.

ఈ కమిటీ నివేదిక తయారుకాగానే అమలు చేయటం చాలా అవసరమని మరి కొందరన్నారు.

పాత చాలామంది సమితి స్థాయి అక్కర లేదని గ్రామ పంచాయితీ జిల్లాపంచాయితీ పుండాలని అన్నట్లు అయిన చెప్పారు. ఎన్నికల విషయంలో ఏ మార్పులు చేసినా ప్రస్తుతం అధికారంలో వున్నవారిని వీరి కాల పరిమితి అయ్యేదాకా కొనసాగించాలని ఎన్నికలనేవి వ్యయ ప్రయాసలతో కూడుకున్నవి కనుక వాటిని వెంటనే పెట్టడం సముచితంకాదని పేర్కొన్నట్లు శ్రీ నరసింహం చెప్పారు. ఇతర సూచనలలో తాలూకా ఒక్కో బ్లాకుగా చేయాలన్న సూచన ఒకటి, యీ విధంగా ఏర్పడిన కొత్త బ్లాకులలో ఎన్నికలు వెంటనే పెట్టాలన్నది మరొకటి వున్నాయి పోతే అధికారులు చెప్పిన దానివిబట్టి వెనుకబడినవారికి బలహీనవర్గాలవారికి, షెడ్యూల్డు తరగతులకు సంకల్పించిన మొత్తాలను వెచ్చించటం జరగటంలేదు. కారణాలలో యీ మొత్తాలు అన్ని అందకపోవటం కూడా ఒకటి.

స్థానిక పరిపాలనా సంస్థల ఆర్థిక సమీక్ష సంఘం ఏటా ఒకసారి సమావేశం కావాలి. షెడ్యూల్డు తరగతుల సాంఘిక సంక్షేమానికి ఒక్కప్రత్యేకవిధిని ఏర్పాటుచేసి దానిని నిర్వహించేధారం బిల్లాసంక్షేమాధికారి చేత వుండాలన్నది మరొక మాచన.

ఈ కమిటీ యిక్కడనుంచి ఖమ్మం జిల్లాకు వెళ్తున్నది. ఇందులోని యితర సభ్యులు శ్రీయుతులు ఏ. కృష్ణస్వామి అయ్యంగార్, పి. ఎల్. శివరావ్, ఎం. భోజరెడ్డి, జి. కృష్ణమూర్తి, జి. వి. చంద్రశేఖరరెడ్డి, బి. వాగేశ్వరరావు, కె. రాజారెడ్డి, డా. కె. శేషాద్రి.

సమితి సభ్యత్వానికై బంగ్లాదేశ్ దరఖాస్తు

విదేశాంగమంత్రి సమద్ ప్రకటన

ఢాకా, జులై 19 : ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వంకోసం ఆగస్టు మొదటివారంలో దరఖాస్తు పెట్టగలదని, తమ దరఖాస్తు ఆమోదించబడగలదని ఆశిస్తున్నామని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుస్ సమద్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ సమద్ ఇండోనీసియా, థాయ్‌లాండ్‌లలో వారంరోజులపాటు పర్యటించే నిమిత్తం నిన్న ఇక్కడనుంచి బయలుదేరి వెళ్లారు.

భద్రతా మండలిలోని 15 సభ్య దేశాలలోను 11 దేశాలు బంగ్లాదేశ్‌ను గుర్తించినవని, ఇంతవరకు గుర్తించనివైనా, సమితిలో తమసభ్యత్వాన్ని వ్యతిరేకించలేదని కూడా ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. EE/9/1972 of 7—7—1972

పట్టూరు—విడదవోలు మధ్య జంటరైలు మార్గం నిర్మాణము నందర్భముగా ఈ క్రింద తెలిపిన పనులకు డివిజనల్ ఇంజినీర్ (డబ్లింగ్), దక్షిణ మధ్య రైల్వే, ఏలూరు వారు సీలుచేసిన టెండర్లను 22—8—1972 మ: 3 గంటల వరకు స్వీకరించెదరు.

వ.నెం.	పని పేరు	సుమారు విలువ	ధరావత్తు
		రు.	రు.
1.	దెందులూరు — బీమడోలు స్టేషన్ల మధ్య చె.510 ఎం (కి.మీ. 498/8—9) నుండి చె. 8800 ఎం (కి.మీ.506/12.13)వరకు ఇనిషియల్ బాలస్టింగ్ కొరకు మూరమ్ సరఫరా.	91,000	2,275
2.	బీమడోలు—పుల్లా స్టేషన్లమధ్య చె.8800ఎం (కి.మీ. 506/12—13) నుండి చె.16500 ఎం (కి.మీ. 514/7—8)వరకు ఇనిషియల్ బాలస్టింగ్ కొరకు మూరమ్ సరఫరా	81,000	2,025
3.	పుల్లా—ఉంగుటూరు స్టేషన్లమధ్య చె.16500ఎం (కి.మీ. 514/7—8) నుండిచె.26000 ఎం (కి.మీ. 524/1) వరకు ఇనిషియల్ బాలస్టింగ్ కొరకు మూరమ్ సరఫరా.	1,09,000	2,725
4	ఉంగుటూరు—తాడేపల్లిగూడెం స్టేషన్ల మధ్య చె. 26000 ఎం. (కి.మీ. 524/1) నుండి చె. 37190 ఎం (కి.మీ. 535/2—3) వరకు ఇనిషియల్ బాలస్టింగ్ కొరకు మూరమ్ సరఫరా.	1,14,000	2,850
5.	ఏలూరు—ఏలూరు స్టేషను యార్డులో పాత్రు యూనిట్‌కు ప్రక్కనగల పల్లపు ప్రదేశమును కాంట్రాక్టరు తన స్వంత మట్టితోలి మెరక చేయుటకు	60,000	1,500
6.	తేది 1—9—1972 నుండి 31—8—1973 వరకు పట్టూరు—చేబ్రోలు మధ్య (కి.మీ. 479/1 నుండి కి.మీ. 524/1) ప్రత్యేక ఆగ్రిమెంట్లకు లోబడని పట్టాయిలకు, మిసెలేనియస్ పనులకు కాంట్రాక్టు.	1,00,000	2,500
7.	తేది 1—9—1972 నుండి 31—8—73 వరకు చేబ్రోలు—విడదవోలు మధ్య (కి.మీ. 524/1 నుండి కి.మీ. 556/6) ప్రత్యేక ఆగ్రిమెంట్లకు లోబడని పట్టాయిలకు, మిసెలేనియస్ పనులకు కాంట్రాక్టు	1,00,000	2,500

ఈ క్రింది పంతుళ్ళవారని ఆఫీసు నుండి పొందిన నిర్ణీత ఫారములలోనే టెండర్లు దాఖలు చేయవలెను. టెండరు ఫారములను మెట్టు 1కి రు. 10—00 వంతున చెల్లించి 19—8—1972 తేది మ. 3 గం. వరకు స్వయంగాను, రు. 12—00 లు చెల్లించి 14—8—1972 తేది వరకు పోస్టు ద్వారాను పొంద వచ్చును. టెండరు ఫారముల ఖరీదును చీఫ్ కాషియర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్, లేక డివిజనల్ పేమాస్టర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్/సాలూరు/పాలిన్/విజయవాడ వార్లకు లేక దక్షిణ మధ్య రైల్వేకు వెందిన ఏ స్టేషను మాస్టరు కైనమగాని చెల్లించి (తిరిగి యివ్వబడదు) రసీదును టెండరు ఫారముల కొరకు దాఖలు చేయు అభ్యర్థనకు జతపర్చవలెను.

ఈ ఆఫీసులో పనూరి ఎట్టి చెల్లింపులు ఆమోదించరు.

ధరావతు డబ్బును 22-8-1972 మ. 3 గంటలలోపు చెల్లించ వలెను. టెండర్లు 22—8—1972 తేది మ. 3—30 గంటలకు తెరువబడును.

డివిజనల్ ఇంజినీర్ (డబ్లింగ్)
ద. మ. రైల్వే, ఏలూరు.

PUB. 169/72—73

సరికొత్త తరహా కథగల చక్కని వర్ణ చిత్రం తప్పక చూడండి!



మంచిరోజులు వచ్చాయి

దర్శకత్వం: వి.మధుసూదనరావు
నిర్మాత: ఎస్.ఎస్.బాలన్

ఓచితము
ప్రతి ఒక్క ప్రెస్టిజ్
Prestige
ఎలిగెంట్ లేక సీనియర్ ప్రెషర్ కుక్కర్‌తో

ఒక PREETT ప్రీత్ స్టీమ్-ఇట్

చిన్న సైజు రూ.16/-లు విలువది



జూన్ 15, '72 నుండి సరకు ఉన్నంతవరకు అన్ని దక్షిణ భారతీయ దేశములలో మాత్రమే ఈ సదుపాయము.
నేడే మీ ప్రెస్టీజ్-ప్రీత్ డీలరును చూడండి.

ప్రాంతీయ పంపకపుదారులు:
మహమ్మద్ ఇబ్రహీమ్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - బెంగళూరు - హైదరాబాదు - ఎర్నాకులము
తయారీ: టిటి- (ప్రైవేట్) లిమిటెడ్, బెంగళూరు 16

ప్రత్తి పండించే వ్యవసాయదారులకు హెచ్చరిక!



మెటాసిస్టాక్స్ మీ పంటను సారాన్ని పీల్చే పురుగుల నుండి కాపాడుకోడానికి స్ప్రే చేయండి.
ఫాలిడాల్ పొడి కాంకి తినే నమిలే అన్ని పీడ పురుగులను గొప్పగా నివారిస్తుంది.
ప్రత్యేకంగా తయారైన
మెటాసిడ్ కాంబి
(పొడి లేక ద్రవము) ప్రత్తికాయ పురుగులపై వాడండి—
ఎప్పుడునూ మెటాసిస్టాక్స్, ఫాలిడాల్ పొడి, మెటాసిడ్ కాంబి లను వాటి ప్రత్తి ప్యాక్ లోవున్న కరపత్రాన్ని చదివి అట్లే వాడండి. పీడవలన ప్రత్తి పంటకు వచ్చే నష్టాన్ని పూర్తిగా ఆపండి. ఇందుకుగాను తప్పక వాడండి.
నాణ్యతగల బేయర్
4/162 (7)ny

రేపటి విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	ఊర్వశి 70 ఎం.ఎం. [ఏసి]
	సరస్వతి పిక్చర్ ప్యాలెస్
హైదరాబాద్	సుదర్శన్ (ఎయిర్ కూల్డ్)
	రీగల్
సికింద్రాబాద్	పారడైజ్ (ఎయిర్ కూల్డ్)
విశాఖపట్నం	చిత్రాలయ
	నవరంగ్
గుంటూరు	శ్రీకృష్ణ పిక్చరుప్యాలెస్
	లిటిల్ కృష్ణా
రాజమండ్రి	జయశ్రీ
	అశోక్
కాకినాడ	సినిమా మెజస్టిక్
	సత్యగౌరి
తెనాలి	గెయిటీ
విజయనగరం	న్యూపూర్ణా
భీమవరం	మారుతీ
గుడివాడ	గంగామహల్
మచిలీపట్నం	నవకళా
చీరాల	నాజ్
ఏలూరు	శ్రీ పాండురంగా
శ్రీకాకుళం	రామకృష్ణా
ఒంగోలు	సీతారామ ప్యాలెస్
కడప	అప్సర
కర్నూలు	నేతాజి
తిరుపతి	పళని
బళ్లారి	నటరాజ్ 70 ఎం. ఎం. (ఎయిర్ కూల్డ్)
అనంతపూర్	శ్రీకంఠం
వరంగల్	సరోజ్
ఖమ్మం	అంబి ఎక్చర్ ప్యాలెస్
బరహంపూర్	S. S. V. టాకీస్

22 7—72 నుండి

ద్రాక్షారామ	లక్ష్మి టాకీస్

23—7—72 నుండి

నెల్లూరు	రంగ మహల్
	లీలా మహల్

20 7-72 (గురువారం) రాత్రి 9-30 గంటలకు విజయవాడ అగ్నిబాధితుల సహాయ నిధికి ఊర్వశి 70ఎం ఎం. (ఎ.సి.)లో ప్రత్యేక ప్రదర్శన గలదు

కృష్ణ ప్రొడక్షన్స్ జయప్రద పిక్చర్స్

పండంటి కాపురం

ఉత్కృష్టమైన కలర్

నిర్మాత-జి.హనుమంతరావు

శ్రీకృష్ణ పద్మనాభం మిలన్మోహన్ దీపక్

పూర్ణానందకి



ప్రతి శుక్రవారం విజయవాడ ... ఉదయం శిలో ఉదయం గం 9-30 ల నుండి 12-00 వరకు టికెట్స్ సర్కిల్‌కు అన్నిటికు బుకింగ్ కలదు.

---

28 వ డ్రా

రాజస్థాన్ స్టేట్ లాటరీస్

రోజువారీ డ్రా ఫలితములు

డ్రా తేది 17—7—1972

మొదటి బహుమతి రు. 1000/—

B 153015

3 బహుమతులు రు. 500/—ఒక్కొక్కటి

A 012407 C 119326 D 184130

ఇతర సిరీస్‌లలో గల ఇట్టి నెంబర్లకు ఒక్కొక్కటికి రు. 50/ కంటున్న 12 కన్సోలేషన్ బహుమతులు గలవు.

డైరెక్టర్, స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

ఆరోగ్యంగా వుండేందుకు సలహాదారులు

డా రాయ్

Govt. Regd.

పిక్స్ స్పెషలిస్ట్

(గువ్వ రోగ నివారణనిపుణులు) సంప్రదించు వేళలు: ఉ.8-1, సా.4-9.30

రాయ్ మెడికల్ హాల్

ఆలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3

ఫోన్ : 74658

ఎక్కువలి తప్పువ వెలలో అధికతరమైన ఉపయోగము గలవి

మెర్క్యూరీ పెన్సిల్స్

పెద్ద స్టేషనరీ డీలర్లందరివద్ద లేకపోతుంటే అలిగించగలరు.

తయారుచేసేవారు: ది మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ మద్రాస్—7

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు మె హిందూస్థాన్ కమర్షియల్ ఏజన్సీస్, 29, నారాయణమొదలి వీధి, మద్రాసు-1.

తల నొప్పా? అనాసిన్

నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.



"అనాసిన్ తల నొప్పులను చప్పున తగ్గిస్తుంది", అని గట్టిగా చెబుతున్నారు శ్రీ ఎస్. ఎస్. ఎస్. రావు ఒక లోంబాయి ఆఫీసరు. "నేను ఎల్లప్పుడూ నా జేబు పెట్టెలో ఒక బిళ్ళల పట్టీ ఉంచుకుంటాను".

బలీయమైనది ఎందువలనంటే ప్రపంచమంతటా ఎక్కువమంది డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలననే అనాసిన్ బాధనుంచి సత్వర నివారణ కలిగిస్తుంది.

సురక్షితమైనది ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. మీరు దానిని సురక్షితంగా పిల్లలకు గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని సరియైన మోతాదు కోసం మీ డాక్టరును సంప్రతించండి.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

అనాసిన్

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి

Regd User of TM: Geoffrey Manners & Co., Ltd.

త్వరితగతి పని చేస్తుంది

ప్రజాదరణగల గొప్ప పోటీ

ఎన్నడూ లేనంతగా అతి తేలికైనది ఎంట్రీ ఫీజు లేదు.

మీరుకూడా తప్పకుండా ఒక బహుమతిపొందగలరు.

మొదటి బహుమతి: ఒక స్కూటర్ వెస్పా లేక ఆల్విన్ రెఫ్రిజరేటర్.

2వ బహుమతి: ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమేటిక్ కెమెరా లేక రేడియోగ్రాం.

3వ బహుమతి (100): టోయో జపాన్ తయారు వలె, 3 బ్యాండ్. ఆల్ వరల్డ్ ట్రాన్‌సిస్టర్, వెల రు. 270.

4వ బహుమతి (10): టోయో జూనియర్ జపాన్ తయారు వలె, 3 బ్యాండ్, ఆల్ వరల్డ్ ట్రాన్‌సిస్టర్ — ఖరీదు రు. 250.

పైన చూపబడిన గళ్ళలో 2 (రెండు) నుండి 17 (పదునేడు) వరకు గల అంకెలను అడ్డంగా, నిలువుగా లేక ఎడుగెదురు మూలలు ఎట్లు కూడినా మొత్తం 38(ముప్పయిఎనిమిది) వచ్చునట్లు భరీ చేయవలెను. ఒక్కొక్క అంకెను ఒకమారు మాత్రం ఉపయోగించవలెను.

ప్రవేశ రుసుము: ఎంట్రీఫీజు లేదు. ఇది టోయో ట్రాన్‌సిస్టర్ల ప్రజాదరణ పోటీ.

ఎంట్రీలు పోస్టు చేయుటకు ఆఖరి తేదీ: 15—8—72. ఫలితములకు తేదీ: 20.8.72

సహాయము కొరకు 34 మొత్తము గల నమూనా

3	9	16	6
8	14	11	1
13	7	2	12
10	4	5	1

నిబంధనలు :— (1) ఎంట్రీలు పంపుటకు సాదా కాగితము ఉపయోగించండి. (2) సవరణలు, దిద్దులు వగైరాలు గల ఎంట్రీలు నిరాకరింపబడును. (3) ప్రవేశాలన్ని తీర్మానము ఖాయమైనది. చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది యొక ముఖ్యమైన షరతు. 4) ఎంట్రీలయొక్క సక్రమము మూయొక్క ఆఫీషియల్ సీల్డ్ సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. సరిగు బహుమతి ఇవ్వబడదు. (5) మొదటి బహుమతి (1) మా ఆఫీషియల్ సీల్డ్ సొల్యూషన్‌తో సక్రమంగా నున్నట్లు కనుగొనబడినదానికి యివ్వబడును. (6) రెండవ బహుమతి (1) పై మూడు వరుసల సక్రమంగానున్న ఎంట్రీకి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి (100) మా ఆఫీషియల్ సొల్యూషన్ యే వరుసలోగాని ఏ అంకెగాని సమానముగా నున్నదానికి యివ్వబడును. 8) గెలుచుట బహుమతిని ఈ డ్రాలో ప్రవేశార్థకు సంతృప్తికరముగా నున్న (10) ఎంట్రీలకు యివ్వబడును. (9) గెలుపొందినవారు సదరు బహుమతులను పొందుటకు పోస్టేజి, ప్యాకింగు, రైలెను ఫీజు వగైరాలను చెల్లించవలెను. (10) 3 & 4వ బహుమతులు పొందినవారు పైన తెలుపబడిన బిళ్ళలతోకూడా ట్రాన్‌సిస్టర్ ఖరీదుతో సగము చెల్లించవలెను. (11) ఫలితములు పంపుటకు 25 పైసల స్టాంపులు పంపవలెను. (12) మా అడ్రసును ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. (13) ఒక కుటుంబము ఒక ఎంట్రీమాత్రం పంపవలెను. (14) కటింగ్‌ను లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగమునకు ఉంచుకోండి.

Director — Contest — Department :

Japan Agencies (India)

P.O. BOX No. 1194, DELHI-6.

జైశంకర్ అండ్ కంపెనీ వారి

4 కోడలు పిల్ల

4వ వారం

దర్శకత్వం: ఎమ్. మల్లికార్జునరావు

నిర్మాత: నారాయణన్ శెట్టియార్



LAKSHMI

లక్ష్మి ఫిలింస్ రిలీజ్

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్

దత్తపుత్రుడు

పూర్తిరంగులలో

నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి

దర్శకుడు: టి. కృష్ణ బాబు B.Sc.

సహనిర్మాతలు: లక్ష్మీ కంబైన్స్

5వ వారం

లక్ష్మి ఫిలింస్ రిలీజ్

LAKSHMI

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar Vijayawada-3. Editor : S. Radha krishna Vijayawada. Phone : 75667 & 75226.